## అబివృద్ధి అంటే తెలుగు దేశం : మంత్రియన్‌యండి ఫరూక్



**నంద్యాల, సెప్టెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి**
అబివృద్ధి అంటే గుర్తుకు వచ్చేది తెలుగు దేశం తెలుగు దేశం అంటే నే అబివృద్ధికి నిర్వచనం అని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యాక్రమలం నంద్యాల పట్టణంలోని రెండు వార్డు చింత రుగు దగ్గర కలెక్టరు రాజకుమారి అద్యక్షతన నిర్వహించారు, ఈకర్యాక్రమంలో రాష్ట్ర న్యాయశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ పాల్గొన్నారు. ఈసందర్భముగా మం త్రి మాట్లాడుతూ పట్టణాలు గ్రామీణ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్న పరిస్థితుల్లో రా ష్ట్ర ప్రభుత్వం వాటిని బలోపేతము చేసి అబివృద్ధికి బాటు వేస్తోందని మంత్రి చెప్పారు. వందరోజుల పాలన దిగ్విజయ ముగా ముగించుకుని అబివృద్ధి వైపు అడుగులు ముందుకు వేస్తుందని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే పనులను మాత్రమే ప్రభుత్వ చేపడుతుందని స్పష్టము చేశారు8. ప్రజల్లోకి వెళ్లాలి వారి సమస్యలు తెలుసుకుకుని పరిస్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు అదేశించార న్నారు. అన్నిర పట్టణాలల్లో గ్రామాల్లో ఈ కార యృక్రమాలు వారం రోజులపాటు జరుగుతున్నాయన్నారు అదికారంలోకి రాగానే పించను పొమ్మురూ 3000నుంచి రూ 4000 ఎంచడము దివ్యాంగులకు రెండింతలు 6000 ఇవ్వడము శుభపరిమాణమన్నారుభూములకు భద్రత లేక ప్రజలను భయభ్రాంతుకలు గురి చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశామన్నారు వంద రోజుల్లో 16437డిఎస్సి పోస్టుల విడుదల చేశాం అన్ని క్యాంటిన్ పునరుద్దరించి కేవలము 5కే టిపన్ బోజనము అందిస్తున్నామన్నారు. ప్రజాప్రయోజనాలను పరిగనలోకి తీసుకున్న ప్రజలకు ఉపయోగ పడే పనులను ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు., పొదుపు సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని చెప్పారు. కలెక్టరు మాట్లాడుతూ అబివృద్ధి సంక్షేమం లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వంముందుకు వెల్లుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల్లో అనేక విజయాలను సాదిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారుమెగా డిఎస్సి విడుదల చేయడము పించనులు ప్రభుత్వం సమంర్ధవంతముగా పంపిణీ చేసిందన్నారు.



## శివయ్య.. ఈ రహదారి..
## రాత మారేది ఎప్పుడయ్యా...!

: చినుకు పడితే సాగని.. భక్తుల ప్రయాణం
: శ్రీశైలం ఘాట్ రోడ్డులో భయంతో సాగుతున్న ప్రయాణం
: భారీ వర్షాలతో నల్లమల అటవీ మార్గంలో గుంతలమయంగా మారిన జాతీయ రహదారి




# రాయలసీమవాసినని చెప్పుకునేందుకు.. జగన్‌కు నైతిక హక్కు లేదు

- ఐదేళ్ల వైసీపీ లోపాలు జగన్మోహన్‌కు శాపాలై కూర్చున్నాయి
- తెదేపా హయాంలోనే రాయలసీమకు న్యాయం : రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి
- మా ప్రాంతానికి కూడా సాగునీరు ఇవ్వండి : ఎమ్మెల్యే



**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
రతనాలసీమగా పేరున్న రాయలసీమలో పుట్టానని ప్రగల్భాలు పలికే వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి రాయలసీమ పేరు ఎత్తే నైతిక హక్కు లేదని, తాను రాయలసీమ వాసినని చెప్పుకునే అర్హత జగన్మోహన్‌రెడ్డి కోల్పోయారని, గత ఐదేళ్ల వైసీపీ హయాంలో చేసిన లోపాలు నేడు శాపాలై కూర్చు న్నాయని, తెదేపా హయాంలోనే రాయల సీమకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానా యుడు అన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని మల్యాల హంద్రీనీవా ఎత్తిపోతల పథకాన్ని ఆదివారం రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు స్థానిక ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా హంద్రీనీవా ప్రాజెక్టును పరి శీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ ప్రభుత్వంపై విరుచుకప డ్డారు. రాయలసీమను మళ్లీ రతనాలసీమగా మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు రాయలసీమలోని ప్రాజెక్టులను సందర్శిస్తున్నామన్నారు. మల్యాల హంద్రీనీవా ఎత్తిపోతల పథకం నుంచి నిర్దేశించిన నీటి పంపింగ్‌లో వైసీపీ నిర్వాకంతో అందులో సగం నీరు కూడా



పంపింగ్ చేయలేకపోతున్నామన్నారు. 2014-19 తెదేపా హయాంలో మొత్తం బడ్జెట్ రూ.7లక్షల కోట్లు ఉంటే, అందులో రూ.72వేల కోట్లు ఇరిగేషన్‌కు కేటాయించామని, వైసీపీ హయాంలో రూ.12లక్షల కోట్ల బడ్జెట్‌లో వారు ఇరిగేషన్‌కు కేటాయించింది రూ.49వేల కోట్లు మాత్రమే అన్నారు. అందులో ఖర్చు పెట్టింది కేవలం రూ.31 వేల కోట్లు మాత్రమే అన్నారు. అందులో కూడా సగం వారి అవినీతికే సరిపోయిందని ఆరోపించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏ ప్రాజెక్టుకు గానీ, ఏ బ్యారేజీకి గానీ, ఏ రిజర్వాయర్‌కు గానీ, రిజర్వాయర్ గేట్లకు గానీ కనీసం గ్రీసు కూడా వేసిన దాఖలాలు లేవన్నారు. అన్నమయ్య లాంటి ప్రాజెక్టు కొట్టుకుపోతే నిమిది ఊర్లు ఊడ్చుపెట్టుకునిపోగా చాలా మంది ప్రాణాలు పోయినా కనీసం సీఎం హోదాలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి వారిని పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి తెదేపా హయాంలో మొత్తం బడ్జెట్‌లో 9.63శాతం నిధులు కేటాయిస్తే, వైసీపీ కేటాయించింది 2శాతం మాత్రమేనన్నారు. ఎత్తిపోతల పథకాల విద్యుత్ బిల్లులు కూడా వైసీపీ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందంటే వారికి ఇరిగేషన్ మీద ఎంత ప్రేమ ఉందో ఇట్టే అర్థం అవుతుందన్నారు. విజయవాడలో వరదలు వస్తే సీఎం చంద్రబాబునాయుడు బస్సులోనే నిద్రించి అక్కడే ఉండి మళ్లీ సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ప్రజలకు సేవ చేశారన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులను ఐదేళ్లు వైసీపీ వదిలేయడంతో రాష్ట్రం ఇరిగేషన్ విషయంలో పదేళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. రాయలసీమలో మళ్లీ జలకళ తెచ్చేందుకు ప్రణాళికలు రూపొందించి వచ్చే సంవత్సరం నుంచి హంద్రీనీవా నుంచి ఇపుడు విడుదల చేసే నీటిని రెట్టింపు పంపింగ్ చేసేలా చర్యలు చేపడుతామన్నారు.

**మా ప్రాంతానికి కూడా నీరివ్వండి :**
ఎమ్మెల్యే గిత్తా జయసూర్య
నందికొట్కూరు నియోజకవర్గంలో వర్షాధా రంపై ఆధారపడిన రైతాంగం ఎక్కువగా ఉందని, రాయలసీమ ప్రాంతంలోని దూర ప్రాంతాలకు ఇక్కడి నుంచి నీరు తీసుకెళ్లడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ఇక్కడి రైతాం గానికి కూడా సాగు, తాగునీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని నందికొ ట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మంత్రిని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి సొంత జిల్లాకు తాగునీరు అందించే అలగనూరు రిజర్వాయర్ ను కూడా వైసీపీ పట్టించుకోకపోవడంతో నీరు లేక రిజర్వాయర్ వెలవెలబోతుందని, వెంటనే రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టాలని, మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం మంజూరు చేసి ఆ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలంటూ పలు వినతి పత్రాలను మంత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఇ.శ్యాంబాబు, ఇరిగేషన్, పోలీసు, రెవెన్యూ ఉన్నతాధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## గూడూరులో యువకుని దారణ హత్య

**గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త ః**
గూడూరు పట్టణంలో ఆదివారం తెల్లవారు జామున బోయ రవి (19) అనే యువకుని గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేసి పరారయ్యారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీ క్షించారు. ఈ హత్యకు పాల్పడిన వారి కోసం ఉదయం నుంచే పోలీసు జాగిలాలతో తీవ్రంగా గాలిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. హతుడు బోయ రవి కుటుంబం అంతా వ్యవసాయంపై జీవనం సాగిస్తున్నారు. అయితే ఎప్పటిల్లాగా నేటి తెల్లవారు జామున పట్టణ శివారులో వారికి చెందిన పశువుల కొట్టకం దగ్గర పశువులకు గ్రాసం వేసేందుకు వెళ్లగా అప్పటికే హంతకులు మాటు వేసిన గుర్తు తెలియన వ్యక్తులు బోయ రవిపై కుత్తులతో పొడిచి హత్య చేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడున్న స్థానికులంతా హత్యకు గావింపబడ్డ బోయ రవిని చూసేందుకు భారీగా తరలొచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుపై గూడూరు పోలీసులు అక్కడికి చేరుకొని వెంటనే హత్యకు గల కారణాలపై ధర్యాప్తు ప్రారం భించారు. హతుడు రవి కుటుంబానికి పట్టణంలో ఎవైన పాత కక్షలు గాని ఎవైన ఉన్నాయా అనే వాటిపై పోలీసులు విచారిస్తున్నారు. ఈ కేసును త్వరిగతిన చేదించి హత్యకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని గూడూరు పోలీసులు తెలిపారు.





## రాత్రికిరాత్రే.. భారీ వృక్షాలు మాయం..!

- వృక్షాలను కూల్చివేసిన కొంతమంది
- 90 సం.ల వృక్షాలు ఒక్కరోజులో ఖతం
- వాల్టా చట్టానికి తూట్లు
- అటవీశాఖ అధికారుల ఆదేశాలు బేఖాతరు
- కూల్చేసిన వృక్షాలను పరిశీలించిన పోలీసులు
- బాధ్యులపై చర్యలు చేపట్టాలంటున్న ప్రజలు

**కల్లుదేవకుంట(మంత్రాలయం), సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:**
ఎండైనా,వానైనా ఎక్కువగా ఉన్నప్పుడు ప్రజలు మాకిందకు వచ్చి చేరితే ప్రజలకు మేమిఇచ్చే చల్లనినీడే మాకు శాపమయ్యిందా, ప్రజలకు అవసరమైన ఆకి ్స జన్ వాయువును అందించి వారి ప్రాణాలను కాపాడడమే మేము చేసిన నేరమా అంటూ వక్షాలు ఆవేదన చెందుతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించాలి ్స న మానవుడే చెట్లను నరికివేస్తుంటే ఆభాధ ఎవరికి చెప్పుకోవాలి.ప్రస్తుత కూటమిప్రభుత్వం మాత్రంపర్యావ రణంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వృక్షాలను నాటి కాపాడాలని పిలుపునిచ్చింది.ఇందులో భాగంగానే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,అటవీ సంరక్షణ శాఖమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని పదేపదే చెబుతున్నారు.అయితే క్షేత్రస్థాయికి వచ్చేసరికి మాత్రం ఎక్కడా అటవీ, వృక్షాల సంరక్షణ కనబడదు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష ్యం కారణంగా పెద్దపెద్ద వృక్షాలు సైతం నేలమట్టమవుతున్నాయి.తాద్వరా భారీ వృక్షాలను కొంతమంది వ్యక్తులు నరికేస్తుండడంతో వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. వివరాల మేరకు మండల పరిధి లోని కల్లుదేవకుంట గ్రామంలో 1932వ సంవత ్సరంలో శ్రీ కరివీరభద్రస్వామి రథోత ్సవం నిర్వహించే రహదారికి ఇరువైపులా సర్వేనంబర్ 71జె2సిలో సుమారు 20 సెంట్లలో సొంతంగా కొనుగోలు చేసి వేపచెట్లు,బసిరిచెట్లను ఆలయ ధర్మకర్తలైన కె.రాఘవరెడ్డి ఆధర్వ్యం



లో నాటారు.ఇప్పటివరకు శ్రీ కరివీరభద్రస్వామి రథోత ్సవం ఈ రహదారిగుండానేసాగుతోంది.ఈ చెట్లునాటి సుమారు 90 సంవత్సరాలు పూర్తయ్యింది.అయితే శనివారం రాత్రి సమయంలో గ్రామానికి చెందిన కురువ లింగప్ప,కురువమల్లయ్య,కురువ రామచంద్ర,కుడుము భీమయ ్య, గడ్డం భీమయ్య,బంగారు భీమయ్య అనేవ్యక్తులు రాత్రికిరాత్రి మెషిన్‌లతో ఈ భారీ వృక్షాలను కూల్చినట్లు రాఘవరెడ్డి విలేకరులకు తెలిపారు.అంతకుముందు రోజు అటవీశాఖ అధికారులు గ్రామానికి చేరుకొని ఈ భారీ వృక్షాలను నరకవద్దని గ్రామస్తులను హెచ్చరిం చారు.అయినాసరే అధికారుల ఆదేశాలను తుంగలోతొక్కుతూ వృక్షాలను కూల్చినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం తెలుసుకున్న మంత్రాలయం పోలీసులు ఆదివారం నేలకూల్చిన భారీ వృక్షాలను పరిశీలించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి భారీ వృక్షాలను కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**అనగనగా ఒక రాజు. ఆ రాజుకు ఏడు మంది కుమారులు. ప్రతిరోజు చేపల వేటకై వెళ్తారు. 'ఆగాగు ఎప్పుడు విన్న సోదేగా..'.**
**సరే ఇప్పుడు చదువు...**
**అనగనగా ఒక మండల తహశీల్దార్. రోజు ఆయన ఫీల్డ్ వేటకు బయల్దేరుతారు. ఒక్కొక్క తహశీల్దార్‌ది ఒక్కొక్క మనస్తత్వం. పోయిన వారు మంచోళ్లు అనే నానుడి. కానీ ఈ తహశీల్దార్ అంతా తానై బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే చక్రం తిప్పుతున్నాడని గుసగుసలు.. అందులో ముఖ్యంగా గ్రామ సేవకుడి నుంచి తన వరకు అంతా తానై అందరి ఉద్యోగాలు తనే చేస్తూ ఔరా అన్పించుకుంటున్న తహశీల్దార్ ప్రవర్తనపై వస్తున్న ప్రచారం**
**నిజాలా.. నిందలా..!**

# అనగనగా.. ఒక తహశీల్దార్..!

### నిజాలా.. నిందలా..!

**మిడుతూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
ఎంతో ఉత్కంఠతతో సాగిన సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. శరామామూలే. ఎన్నికలు ముగిశాక అధికారుల బదిలీలు. అందులో భాగంగా గడివేముల మండల తహశీల్దార్ మిడుతూరు మండల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. రాత్రి పగలు కార్యాలయంలో ఉంటున్నారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ నుంచి పై దాకా తనే స్వయంగా చూస్తున్నాడు. ప్రతి పనికి ఫీల్డ్‌కు వెళ్తున్నాడు. అయితే తహశీల్దార్ కార్యాలయంలో ఈ కొత్త పనితీరుపై విమర్శలు, అరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కానీ ఇక్కడే వచ్చింది తంట. షరా మామూలే. మిగతా సిబ్బంది పని తానే చూసుకునేటప్పుడు తాము ఎందుకని కొందరు సిబ్బంది బహిరంగంగా బయటకు చెప్పలేకున్నా వారిలో వారు చర్చించుకుంటున్నారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లతో పాటు మిగతా రెవెన్యూ పనులకు స్వయంగా తహశీల్దారే రంగంలోకి దిగి కింది స్థాయి రెవెన్యూ సిబ్బంది చేయాల్సిన పనులు కూడా తానే చూస్తూ దరఖాస్తుదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి పనులు ముగిస్తుండడంతో డబ్బులు చేతులు మారుతున్నాయనే ప్రచారం ఊపందుకుంది. అందుకేనా రాత్రి పొద్దుపోయే వరకు తహశీల్దార్ కార్యాలయంలో ఉండేదంటూ పలువురు అంటున్నారు. ఇదిలా ఉండగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎం పదవి చేపట్టాక మొట్టమొదటి సారిగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా 'ఇది మంచి ప్రభుత్వం' అంటూ ప్రజల నుంచి ప్రశంసలు వస్తున్న సందర్భంగా గ్రామ గ్రామాన 50 నుంచి 100 గృహాలు తిరిగి ప్రజల సమక్షంలో ప్రత్యేక సమావేశానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో జరిగే ఈ కార్యక్రమానికి ఒక ప్రత్యేక అధికారిని నియామకం చేసి వారం రోజుల పాటు పరిపాలనపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్క అధికారి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఇది మంచి ప్రభుత్వం అంటూ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తుండగా కొందరు అధికారులు ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రాధాన్యం ఇస్తుంటే ఇలాంటి కార్యక్రమాలపై ప్రజలకు నమ్మకం పోతుందనడంలో సందేహం లేదు. ఇదిలా ఉండగా నందికొట్కూరు నియోజకవర్గంలో చాలా సంవత్సరాల తరువాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే అధికారపార్టీలోనే రెండు వర్గాలు ఏర్పడి నువ్వా నేనా అంటూ ప్రతి విషయంలో పోటీ పడుతున్నారు. ముఖ్యంగా అధికారుల నియామకంలో అధికార పార్టీలోని రెండు వర్గాల మధ్య విభేధాలు తారాస్థాయికి




చేరుకున్నాయి. అయితే అధికారులు తమ పనితీరును సక్రమంగా నిర్వహించకుండా అవినీతి మార్గంలో నడిస్తే అ అధికారులను తెచ్చిన వర్గంపై మరోవర్గం దుమ్మెత్తి పోసేందుకు ఎదురు చూస్తుంది. ఇలా కొందరు అధికారులు తెదేపా ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే అవినీతికి ప్రాధాన్యత ఇస్తే భవిష్యత్‌లో జరుగబోయే వంద రోజుల్లాంటి కార్యక్రమాల్లో అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీసే అవకాశం

**తహశీల్దార్ వివరణ :**
మండల తహశీల్దార్‌పై వస్తున్న అరోపణలపై శుక్రవారం తహశీల్దార్ శ్రీనివాసులను ప్రభాతవార్త వివరణ కోరగా ఎలాంటి అవినీతి జరుగడం లేదని, ఎవరితో డబ్బు తీసుకునే పరిస్థితి లేదని, పనులు కరెక్టుగా ఉంటే వెంటనే చేసి పెడుతున్నామన్నారు. ప్రజలకు సత్వర న్యాయం చేసేందుకు తాను పని చేస్తున్నానని చెప్పారు.

### వరద బాదితులకు..
## పరమేశ్వరా హోండా షోరూం సైతం




**నంద్యాల, సెప్టెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాలలో వదర వరద బాదితుల కోసం విరాళాలు కోనసాగుతుంది.పాఠశాలు, ఇతర శాఖలు విరాళాలను అందించడం జరుతున్న తరుణంలో పరమేశ్వరా హోండా షోరూం యాజమాణ్యం మేము సైతము వదర బాదితుల కోసం అంటు రూ లక్ష చెక్కును మంత్రి ఫరూక్‌కు అదివారము అందించారు. ఈ చెక్‌ను హోండా చైర్మన్ రాజశేఖరు అద్వర్యంలో ( పరమేశ్వరా అటోమొబైల ప్రవేటు లిమిటెడ్ రూయ 50000 చెక్కును విజయవాడ వరద బాదితుల కోసం మంత్రికి అందించారు. అలాగే సియం రిలీఫ్ ఫండు కి ంద 50000 అమొ ంటును అంద చేస్తున్నామని చెప్పారు.అలాగే నంద్యాల కార్పంటర్ వెల్ఫేర్ అసోషియేషన్ తరుపున రూ 36616 మంత్రి ఫరూక్‌కు అందించారు.



## ప్రభుత్వ 100 రోజుల పాలనను ప్రజలు మెచ్చుకుంటున్నారు

**- రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్య, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః**
నూతన ప్రభుత్వ 100 రోజుల పాలనను ప్రజలు మెచ్చుకుంటున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఆదివారం 47వ వార్డు ధర్మపేటలోని సచివాలయం వద్ద సాయంత్రం 13వ వార్డులోని బంగారుపేట శ్రీరామ టాకీస్ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇది మంచి ప్రభుత ్వం కార్యక్రమంలో టీజీ భరత్, జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషాలు పాల్గొన్నారు. ఈసందర ్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ గత ఐదేళ్ళలో సర్వనాశనమయిన రాష్ట్రాన్ని తమ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిలో పెడుతున్నారని చెప్పారు. గడిచిన ఐదేళ్ళల్లో రాష్ట్రం అభివృద్ధిలో వెనకబడిపోయిందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు విజనరీతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశలో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం 100 రోజుల పాలనలో ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. మాట ఇచ్చిన విధంగా పెన్షన్లు రూ.4 వేలు చేశామని, డిఎస్సీ విడుదల చేశామని, పేదల ఆకలీ తీర్చే 175 క్యాంటీన్లు ప్రారంభించినట్లు తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామని మంత్రి టీజీ భరత్ తెలిపారు. విజయవాడలో వరదలు వస్తే రాత్రింబవళ్లు తేడా లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కష్టపడ్డారన్నారు. 100 రోజుల్లో ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలందరు చెప్పేలా తమ పాలన ఉందన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హాబ్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. రానున్న ఐదేళ్ళల్లో అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించి పరిశ్రమలు తీసుకువస్తామన్నారు. జిల్లా కలెక్టరు రంజీత్ బాషా మాట్లాడుతు ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి సంబంధించి వార్డు సభ ఏర్పాటు చేసుకున్నాం, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు అయి 100



రోజుల్లో చేసిన పనుల గురించి వాల్‌పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఇందులో 6 అంశాలు మెగా డిఎస్సీ, పెన్షన్‌లు, ఉద్యోగులకు 1వ తేదినే జీతాలు ఇవ్వడం గురించి, పేదలందరికి ఆకలీతీర్చేందుకు అన్నక్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్‌యాక్టు, వరదల సమయంలో ప్రభుత్వం చేపట్టిన విషయాల గురించి తదితర అంశాలను తెలియజేసే వాల్‌పోస్టర్‌ను విడుదల చేయడం జరిగింది. ఈసందర ్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లోనే పెన్షన్లను పెంచి ప్రతినెల 1వతేది నాడే అందజేస్తుందని మెగా డిఎస్సీ ద్వారా 16,347 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. అన్నక్యాంటీన్ల పునరుద్ధరించడం గొప్ప కార్యక్రమం అన్నారు. అందులో కర్నూలు నగరంలో ఐదు అన్నక్యాంటీన్లు ఉన్నాయని తద్వారా రూ.5లకే పేదలకు భోజనం లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, నాగేశ్వర్‌యాదవ్, నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, స్థానిక నాయకులు, ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు, టిపిఆర్‌ఓ వెంకటలక్ష్మి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది వార్డు కార్పొరేటర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి పవిత్రతను అపవిత్రత చేయకండి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు**

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః**
టిటిడి పవిత్రను అపవిత్రత చేయకండని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర అన్నారు. పవిత్రమైన, నాణ్యమైన సరుకులతో ప్రసాదాన్ని తయారుచేయాలని, శ్రీవారి ప్రసాదాల నాణ్యత మెరుగుకు గట్టి చర్యలు అవసరమని, ప్రసాదం కలుషితం చేసినట్లయితే జాతీయ భద్రత చట్టం కింద చర్యలు తీసుకోవాలన్నారు. కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామికి ముడుపు కడితే కోరిన కోరికలు నెరవేరుతాయని తరతరాలుగా హిందువుల నమ్ముతున్నారన్నారు. ఆదివారం నగరంలోని 46 వార్డు నరసింహారెడ్డి నగర్‌లోని బిజెపి కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నగరూరు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రసాదం కల్తీచేయడం బాధకరమన్నారు. నాణ్యతలేని అపవిత్రమైన సరుకులతో లడ్డు తయారీకి వాడటం తగదన్నారు. జంతువుల కొవ్వు కలిపిన నెయ్యి వాడి ఘోర అపచారం ప్రచారం చేసినట్లు అయిందని భవిష్యత్తులో భక్తుల మనోభావాలు దెబ్బతీయకుండా చూడాలని కోరారు. ప్రసాదం కల్తీచేసినట్లు రుజువైతే జాతీయ భద్రత చట్టం కింద చర ్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వేముల శివప్రసాద్, బిజే శ్రీనివాసులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో బైరెడ్డి కుటుంబంతోనే నా రాజకీయం

: 15 సంవత్సరాలుగా వెన్నంటిగా నడిచినందుకు ప్రత్యేక గుర్తింపు
: నంద్యాల పార్లమెంట్ ఎంపి బైరెడ్డి శబరి ఆశీస్సులతో మరో అడుగు ముందుకు
: టెలికామ్ అడ్వైజర్ కమిటి మెంబరుగా ఎంపికపై కృతజ్ఞతలు





**ఆత్మకూరు, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్డిఏ కూటమీతో కలిపి కేంద్ర, రాష్ట్రాలలో కీలకమైన రాజకీయాలను కొనసాగిస్తుంది. ఒకవైపు కేంద్ర స్థాయిలో ఎంపిల పరిపాలన కొనసాగుతున్న నేపథ్యంలో మరో వైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రులు, ఎంఎల్ఏలతో కూడిన రాజకీయాలు వేడిగా కొనసాగుతునే ఉన్నాయి. యువకులలో ఉత్సహం నింపేందుకు నమ్ముకున్న నాయకులు సమన్వయం చేసే విదంగా రాజకీయాలలో ముందుకు వెళ్తూన్నారు. ఈ నేపథ్యంలోనే నంద్యాల పార్లమెంట్ పరిధిలోని నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండల కేంద్రంలో నందికొట్కూరు మాజీ శాసన సభ్యలు ఉద్యమ స్పూర్తికి ఊపిరి నింపిన రాయలసీమ స్టీరింగ్ కమిటి మెంబరు టిడిపి పార్టీ సీనియర్ నేత బైరెడ్డి రాజశేఖరరెడ్డి కుటుంబంతోనే రాజకీయం కొనసాగించి 15 సంవత్సరాలలో తనకు అంటూ ఓ ప్రత్యేక స్థానంను కేటాయించి రాజకీయంగా యువ ఉత్సహంతో ముందుకు వెళ్తూన్న టెలికామ్ అడ్వైజర్ మెంబరు టిడిపి యువ నాయకులు కురువ రమేష్ ప్రభాతవార్త పాఠకులకు ప్రత్యేక కథనం.. ఆత్మకూరు పట్టణంలో సాదారణమైన జీవితాని కొనసాగిస్తూ వ్యాపార రంగంలో అతిథి హోటల్ మేనేజ్‌మెంట్ చేస్తూ ఆకలితో ఉన్న వారికి అన్నదాతగా మారి నేడు రాజకీయ రంగంలో నంద్యాల పార్లమెంట్ ఎంపి బైరెడ్డి శబరి ఆశీస్సులతో మరోసారి ప్రత్యేక గుర్తింపు రావడంతో టిడిపి అభిమానులు హర్శం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు ఉమ్మడి ఆత్మకూరు నియోజకవర్గం ఉన్నప్పుడు పాములపాడు మండలంలో కీలకమైన రాజకీయాలు ఆత్మకూరు ప్రాంతంలోనే కొనసాగించారు. అయితే నియోజకవర్గాలలో మండల కేంద్రాలు చేర్పూలు మార్పూలు కావడంతో రాజకీయంగా కొంత బలం పెంచుకునేందుకు ఉపందుకుందని చెప్పవచ్చు. పాములపాడు మండల కేంద్రంలో కురువ రమేష్ తండ్రి మాజీ సర్పంచ్‌గా కురువ ఎల్లయ్య 2013 నుంచి 2019 వరకు గ్రామ సర్పంచ్‌గా రాజకీయంను కొనసాగించారు. మరో వైపు గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కురువ రమేష్ కుటుంబంలో టిడిపి పార్టీ నుంచి ఎంపిటిసి సభ్యునిగా బరిలో నిలిచారు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రాజకీయాలలో బైరెడ్డి కుటుంబ రాజకీయం ఎంతో కీలకమైంది. ఈ నేపథ్యంలోనే నమ్ముకున్న క్యాడర్‌కు సమన్వయం చేసే విదంగా అత్యదికంగా యువతకే రాజకీయంగా ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నారు. కేంద్ర స్థాయిలో పాములపాడు మండల కేంద్రంలో నంద్యాల జిల్లా టెలికామ్ అడ్వైజర్ మెంబరుగా ఎంపిక కావడంపై ఆ మండల ప్రజలు హర్శం వ్యక్తం చేస్తున్నారు. బైరెడ్డి కుటుంబాని నమ్ముకున్నందుకు రాజకీయంగా అన్ని విదాలుగా ముందుకు వెల్లడం మరో విశేషంగా మారింది. నియోజకవర్గంలో మండల స్థాయి రాజకీయాలను కొనసాగించాలంటే ముందుగా కురువ రమేష్ గుర్తుకు వస్తారని చెప్పవచ్చు. రాబోయో రోజులలో బైరెడ్డి కుటుంబంతో కలసి టిడిపి పార్టీలో యువతకు ఉత్సహం నింపే విదంగా రాజకీయాలు కొనసాగించేందుకు ముందుకు దూసుకెళ్తూన్నారు.

## విద్యార్థి,రైతాంగ ఉద్యమాలకు తిక్కన్న చేసిన సేవలు మరువలేనివి

:- ఘనంగా కామ్రేడ్ తిక్కన్న రెండవ వర్థంతి సభ



**ఆదోని అర్బన్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** కామ్రేడ్ తిక్కన్న రైతాంగ, విద్యార్థి ఉద్యమాలకు చేసిన సేవలు మరువలేనివని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు యు గనిరాజు అన్నారు. విప్లవోద్యమ కార్మిక నేత, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె తిక్కన్న 2వ వర్థంతి సభ ఆదివారం పట్టణంలోని శ్రీ మంగళాంజనేయస్వామి కళ్యాణ మండపం నందు విప్లవకారుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సభకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి కె నాగరాజు అధ్యక్షత వహించారు. ముందుగా తిక్కన్న చిత్రపటానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు గనిరాజు, కామ్రేడ్ తిక్కన్న సహచరిణి సుశీలమ్మ, విప్లవ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకులు గనిరాజు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి కె నాగరాజులు మాట్లాడుతూ కామ్రేడ్ తిక్కన్న 2022 సెప్టెంబరు 22న అనారోగ్యంతో మరణించాడని ఆయన మరణం పీడిత ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు తీవ్రమైన నష్టం అన్నారు. కార్మికవర్గ విముక్తి కోసం పోరాడడమే కామ్రేడ్ తిక్కన్నకు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అని తెలియజేశారు. అనంతరం ప్రముఖ పారిశ్రామిక వేత్త ఏసి శ్రీకాంత్‌రెడ్డి, బిసి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి నాయుడులు మాట్లాడుతూ తిక్కన్న చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు చెన్నకేశవులు, జిల్లా నాయకులు బాలరాజు, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు సోమశేఖర్, ఏపిటిఎఫ్ జిల్లా నాయకులు తిక్కస్వామి, బిడిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వినర్ రమేష్, పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు నాగేంద్ర, హనుమంతప్ప, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శివయ్యా.. ఈ రహదారి రాత మారేది ఎప్పుడయ్యా...!

ఆత్మకూరు, సెప్టెంబర్22, ప్రభాతవార్త:

దేశంలోనే శైవ క్షేత్రాలలో ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీశైలం బ్రహ్మారాంభిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం భక్తాదులు దేశ వ్యాప్తంగా నలుములాల నుంచి శ్రీశైలానికి ప్రయాణం వాహనల ద్వారా కొనసాగాల్సిందే. శివయ్యా... ఈ రహదారి రాత మారేది ఎప్పుడయా అంటూ భక్తులు ప్రయాణం కొనసాగిస్తున్నారు. భారీ వర్షాలతో నల్లమల అటవీ మార్గంలో గుంతల మయంగా మారీన జాతీయ రహదారి ఎన్‌హెచ్ 347 పై అధికారులు చేసిన నిర్లక్ష్య దోరణికి నేటికి భక్తులకు ప్రయాణికులకు తప్పని తిప్పలుగా మారిందని చెప్పవచ్చు. రాష్ట్రంలో ఒకవైపు శ్రీశైలం నియోజకవర్గం మరో వైపు శ్రీశైలం దేవస్థానం పేరుతో ఎంతో మంది ప్రముఖులు, ముఖ్య రాజకీయ నాయకులు పలువురు భక్తులు ఈ రహదారిపైనే ప్రయాణం కొనసాగించాల్సి ఉంటుంది. ఆత్మకూరు పట్టణం నుంచి శ్రీశైలంకు దాదాపు 120కి.మీటర్ల దూరం కొనసాగించాల్సి ఉంది. ఈ మార్గం మధ్యలోనే నల్లమల అడవి ప్రారంభం కానుంది. సింగిల్ రహదారిపై ఇరువైపుల రోడ్డు గుంతల మయంగా ఉండడంతో భారీ వర్షాలతో రోడ్డు మధ్యలో గుంతలుగా ఏర్పడి ప్రయాణం ఆలస్యంగా కొనసాగుతుంది. సంప్రదాయ పండుగలు వచ్చే సమయంలో శ్రీశైలం దేవస్తానం నుంచి భక్తులకు మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఉగాది పండుగ వేడుకలకు కోట్లాది రూపాయాలు ఖర్చు చేయనుంది. నల్లమల పెద్దపులుల అభయారణ్యం కావడంతో అటవీశాఖ అధికారుల నిబందనలతో నేటికి ఈ మార్గంలో ఇబ్బందులు తెలెత్తున్నాయని చెప్పవచ్చు. సంజీవనగర్ తాండ నుంచి దోర్నాల వరకు రోళ్ళపాడు ఘాట్ సెక్షన్‌లో రోడ్డు అంతా గుంతల మయంగానే ప్రయాణికులకు దర్శనం ఇస్తుంది. చినుకు పడితే ప్రయాణం ముందుకు సాగడం లేదనే అనే చందంగా మారిందని చెప్పవచ్చు. ఈ ఘాట్ రోడ్డులో కొండ చరియాల భయం ఎప్పుడు ట్రాఫిక్ ఏర్పడుతుందో అనే వాహనదారులు భయందోళనతో వాహనాలను నడుపుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. కర్నాటక, మహరాష్ట్ర, ఆం ధ్ర, తెలంగాకు చెందిన భక్తులు శ్రీశైలం నియోజకవర్గం నుంచి ఆత్మకూరు అడవి మర్గాం మీదనే ప్రవేట్ వాహనాలు, ఆర్‌టిసి బస్సుల ద్వారా నిత్యం రద్దీగా ఉంటుంది. పేరుకే జాతీయ రహదారిగా గుర్తింపు వచ్చిందే తప్పా అటవీశాఖ అధికారుల ఆకాంక్షలతో ఈ రోడ్డు మార్గం పనులు ముందుకు కదలడం లేదు. అనే ఆరోపణలు కూడా అధికంగా వినిపిస్తున్నాయి. గత మూడు నెలల నుంచి కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలో నేషనల్ హైవే జాతీయ రహదారి విస్తీర్ణ పనులు చేపట్టారు. అడవి మార్గంలో ఈ పనులు కొనసాగుతాయో లేదా ఎప్పటికి తెలియడం లేదు. భారీ వర్షాలు పడితే రహదారులు అంతా అడవి మార్గంలో చిన్న బిన్నం కావడం తో ప్రయాణికులకు, శ్రీశైలం వెళ్తే భక్తులు ప్రమాదాలు పోంచిఉన్నాయని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు, శ్రీశైలం అధికారులు స్పందించి ఆత్మకూరు నుంచి దోర్నాలకు వెళ్లే అడవి మార్గంలో రహదారుల మరమ్మత్తుల పనులు చేపట్టే విదంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని పలువురు భక్తులు, ప్రయాణికులు ప్రభుత్వాలను కోరుతున్నారు.

## నేడు అన్న క్యాంటీన్లను ప్రారంభించనున్న మంత్రి

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః**

నగరంలో పునరుద్దరించిన రెండు అన్న క్యాంటీన్లను సోమవారం రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ పునఃప్రారంభించనున్నారు. తొలుత ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ అవరణలోని, అనంతరం కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్లను మం త్రితో పాటు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, జాయింట్ కలెక్టరు బి నవ్య, నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తిచేశారు. కాగ ఒక్కొక్క అన్నక్యాంటీన్‌ను నగర పాలక రూ.10 లక్షలు వెచ్చించి ఆధునీకరించిన సంగతి విధితమే.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత

: పూర్వపు విద్యార్థులు మిత్రుని కుటుంబానికి రూ.72వేల ఆర్థికసహాయం...



**వెల్దుర్తి, సెప్టెంబర్22, ప్రభాతవార్త**

మిత్రుని కుటుంబానికి 1996-97వ బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థులు ఆదివారం ఆర్థిక చేయూతను అందించారు. తమతోటి మిత్రుడు శివరామిరెడ్డి ఈనెల 9న వెలు ర్తిలోని తన ఇంట్లో గుండెపోటుతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న పూర్వపు విద్యార్థులు రాణితోటలో ఉన్న మిత్రుని ఇంటికి వెళ్లి అతని భార్య, పిల్లలను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి తమ వంతుగా రూ.72వేల రుపాయల నగదును ఆర్థికసహాయంగా భార్యకు అందించారు. ఏమైనా సమస్యలు వస్తే తామంతా ఉన్నామని మరువకమ్మా అంటూ ఆమెకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు ఖాజా, నాగరాజు, చిరంజీవి, అయ్యస్వామి, రహంతుల్లా, మాధవస్వామి, వెంకటేష్, శేషు, చంద్రశేఖర్, శివకుమార్, రమణ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ బదిలీలకు గ్రహణం

- మూడు నెలల నుంచి ఎదురుచూపులు

**చిప్పగిరి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో పోలీసుల బదిలీల కోసం మూడు నెలల నుంచి ఎదురుచూస్తున్నా బదిలీలు జరుగక గ్రహణం పట్టిందని పలువురు పోలీస్ కానిస్టేబుళ్లు ఆరోపిస్తున్నారు. అన్ని జిల్లాల్లో పోలీసుల బదిలీలు స్థానచలనం జరిగి కోరుకున్న స్థానాల్లో విధులను నిర్వహిస్తుండగా కేవలం కర్నూలు జిల్లాలో మాత్రం పోలీసు బదిలీల ప్రక్రియ జరగడం లేదని పోలీసు సన్నిహిత వర్గాల ద్వారా సమాచారం. ప్రభుత్వం అన్ని శాఖలలో బదిలీల ప్రక్రియ శరవేగంగా జరుగుతుంది. అయితే పోలీస్ శాఖలో ఎస్ఐల బదిలీలు, సిఐ బదిలీలు, డిఎస్పీల బదిలీలు అన్ని జరుగుతున్నా కానిస్టేబుళ్ల బదిలీలు జిల్లా పోలీసు అధికారులు ఎందుకు పెండింగ్‌లో ఉంచారని దీంతో చివరి జిల్లా ప్రాంతాల్లో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీసులు ఎప్పుడెప్పుడు బదిలీలు జరిగితే తమ తమ పిల్లలకు చదువులతో పాటు వారికి అనుకూల ప్రాంతాల వైపు వెళ్లవచ్చునని ఆశావాహులుగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న పోలీస్ కానిస్టేబుళ్ల బదిలీల ప్రక్రియ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు పోలీస్ కానిస్టేబుళ్లు కోరుకుంటున్నారు.

## వందరోజుల పరిపాలనపై ప్రజలు హర్షం



**చిప్పగిరి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆద్వర్యంలో రాష్ట్రంలో కూటమి వందరోజుల పరిపాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు దౌల్తాపురం టిడిపి యువ నాయకుడు మేకల రామాంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు ఆద్వర్యంలో దౌల్తాపురం సచివాలయ సిబ్బందితో కలిసి ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు దౌల్తాపురం తెదేపా నాయకులు మేకల రామాంజనేయులు, కె ప్రభాకర్, ఎం రాజశేఖర్, సి చెరువు హరి, పల్లి కుమార్‌ల ఆద్వర్యంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో నెరవేర్చిన హామీలు, ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చినందుకు ప్రజలు ఇది మంచి ప్రభుత్వం అని హర్షం వ్యక్తం చేస్తూ ఈ ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను ప్రతిఒక్కటి కూటమి ప్రభుత్వం నెరవేర్చుటకు సిద్దంగా ఉందన్నారు. ఎవరు అధైర్యపడవద్దని ప్రతిఒక్కరికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం గ్రామస్తులు, అధికారులు, నాయకులు వందరోజుల పరిపాలనపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు పాల్గొన్నారు.

## పత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్లండి

- వన్‌టౌన్ సీఐ శ్రీరామ్

**ఆదోనిటౌన్, సెప్టెంబర్22, ప్రభాతవార్త;** ఆదోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 12-12-2023వ తేదీన సార్‌నం. 213/2023 యూ/ఎస్102 సీఆర్‌పీసీ కింద కేసు నమోదు అయిన వాహనాలకు సంబంధించి వాహనాల యజమానులు సరైన వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకెళ్లాలని వన్ టౌనన్‌సీఐ శ్రీరామ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల తర్వాత వాహనాలను వేలం వేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో టీవీఎస్ విక్టర్, హీరో హోండా, యమహా స్కూటీ, బజాజ్ పల్సర్, బజాజ్ సీటీ 100, టీవీఎస్ ఎక్స్ఎల్ సూపర్, బజాజ్ కవాగ్జీ-02, యమహా స్కూటీ (రెడ్ కలర్), టీవీఎస్ స్టార్ సిటీ (బ్లాక్ కలర్), హీరో గ్లామర్ (బ్లూ అండ్ బ్లాక్ కలర్), యమహా క్రక్స్, బజాజ్ డిస్కవర్, కినెటిక్ బాస్, హీరో ఎక్స్‌ట్రీమ్ స్పోర్ట్స్ (రెడ్ కలర్), స్కూటీ (బ్లాక్ కలర్), బజాజ్ సిటీ 10 (బ్లాక్ కలర్), హీరో స్ప్లెండర్, జీస్ స్పీడ్ బ్లాక్ మొత్తం 20 మోటార్ సైకిళ్లను కేసులో స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉంచామన్నారు. వాటి యజమానులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలు చూపించాల్సి ఉంటుందని సీఐ సూచించారు.

## నందవరం శ్రీ చౌడేశ్వరిదేవిని దర్శించుకున్న జిల్లా జడ్జి



**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవిని కర్నూలు జిల్లా ప్రిని సపల్ జడ్జి తపర్ధి ఆదివారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారిణి కామేశ్వరమ్మ ఆలయ వేదపండితులు, అర్చకులతో కలిసి ఆలయ మర్యాదలతో జడ్జికి స్వాగతం పలికారు. అనంతరం జడ్జి చేత అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి జడ్జిని ఆలయ సాంప్రదాయం ప్రకారం తగు విధంగా సత్కరించారు. తదనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ వేదపండితులు వేద ఆశీర్వచనలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఈ నెల 23 తేదీ కలెక్టరేట్‌లోని సోంటీనరీ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం దార్ర ప్రజల నుండి ఆర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి,.రాజకుమారి గణియా తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించే ప్రక్రియను పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం ద్వారా చేపట్టనున్నట్టు తెలిపారు, ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే కార్యక్రమానికి ఈ నెల 23వ తేదీ ఉదయం 9.30 గంటలకు జిల్లా అధికారులందరు హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.

## నీట్ ఫలితాల్లో 686వ ర్యాంకు సాధించిన గుబ్బ సాయితేజ..

- పేదలకు ఉచితంగా వైద్యం అందించడమే తన లక్ష్యం ; గుబ్బ సాయితేజ

**గడివేముల, సెప్టెంబర్22, ప్రభాతవార్త;** పగిద్యాల మండలం నెహ్రూనగర్ గ్రామానికి చెందిన ఆర్యవైశ్యుడు గుబ్బ సురేష్‌కుమార్, గుబ్బ సుజాత దంపతుల మొదటి కుమారుడు గుబ్బ సాయితేజ ఆల్ ఇండియా నీట్ ఫలితాల్లో 30,970వ ర్యాంకు రాగా, రాష్ట్రవ్యాప్తంగా 686వ ర్యాంకు సాధించడంతో కర్నూలు మెడికల్ కళాశాలలో ఉచిత సీటు సంపాదించాడు. ఆదివారంనాడు గడివేములలోని అమ్మమ్మ, తాతయ్య ఇంటికి రాగా అక్కడ తాతయ్య ఈపూరి పద్మనాభయ్య, అమ్మమ్మ ఈపూరి పద్మావతమ్మలు గుబ్బ సాయితేజకు శాలువా వేసి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా అమ్మమ్మ, తాతయ్యలు మాట్లాడుతూ కష్టపడి చదివి ఎంబీబీఎస్ సాధించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. సాయితేజ డాక్టర్‌గా మంచిపేరు ప్రఖ్యాతలు సాధించాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. డాక్టర్‌గా పేద ప్రజలకు సేవలందించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గుబ్బ సాయితేజ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. తాను ఎంబీబీఎస్ సీటు సాధించేందుకు చాలా కష్టపడ్డానని, తన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం మరువలేనిదని చెప్పారు.

## కర్నూలులో వర్క్‌షాప్ సమావేశానికి వెళ్లిన వాల్మీకి కుటుంబీకులు

**ఆదోని, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** కర్నూలులో జడ్పి హాల్ నందు ఏపివిబిఎస్ ఎస్‌టి అంశంపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ సమావేశానికి ఆదోని నుండి వాల్మీకి కుటుంబీకులు ఆదివారం బయలుదేరి వెళ్లారు. జిల్లా కార్యదర్శి పరమేష్, మండల ఉపాధ్యక్షులు ఈరన్న, మండల కార్యదర్శి వీరాంజి, పాండవగల్లు హనుమంతు, సురేష్, ఈరన్న, విరుపాక్షి, నారాయణ, లింగమయ్య, వీరాంజి, యంకప్ప తదితరులు వెళ్లారు.

## ఏఐసిఎం సమావేశానికి పయనమైన మేయర్

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో దివాస్ నగరంలో సోమవారం జరిగే అఖిలభారత మేయర్ల మండలి (ఏఐసిఎం) కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు నగర మేయర్ బి వై రామయ్య ఆదివారం బయలుదేరి వెళ్లారు. ఏఐసిఎం జాతీయ అధ్యక్షురాలు మాధురి అతుల్ పటేల్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యుడు హోదాలో మేయర్ బి వై రామయ్య పాల్గొననున్నారు. సమావేశంలో ఏఐసిఎం రాష్ట్రస్థాయి కమిటీల ఏర్పాటు, మేయర్లకు శిక్షణ తరగతులు, కార్యాలయ పునరుద్దరణ వంటి 9 అజెండాలతో పాటు ఇతరత్రా అంశాలపై చర్చించనున్నారు.

## సిపిఎం పార్టీ శివపురం గ్రామశాఖ కార్యదర్శిగా పెరుమాళ్ళ సత్యరాజు

**కొత్తపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః** సిపిఎం పార్టీ శివపురం గ్రామశాఖ కార్యదర్శిగా పెరుమాళ్ళ సత్యరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసురత్నం, మండల కార్యదర్శి ఎన్ స్వాములు తెలిపారు. ఆదివారం సిపిఎం పార్టీ శివపురం గ్రామశాఖ మహాసభ ఈ చిన్న చిన్నయ్య అధ్యక్షతన జరిగింది. ఈసందర భంగా వారు మాట్లాడుతూ శివపురం గ్రామంలో సిపిఎం పార్టీ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు, రైతులు వ్యవసాయ కూలీల పక్షాన నికరంగా నిలబడి పనిచేసో ంది. గ్రామంలో ప్రధానంగా దళితుల సాగుభూములకు లిఫ్ట్ ఇరిగేషన్ నీళ్లు రావడం లేదు. కొత్త డిసిలను ఏర్పాటుచేసి దళితులకు సాగుభూములకు సాగునీరు అందించాలని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్లు ఇవ్వాలని దళితుల స్మశాన వాటికలు మౌలిక వసతులు కల్పించాలని అర్హులైన పేదలందరికి పెన్షన్లు, ఇళ్ళ స్థలాలు, ఇళ్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో సిపిఎం పార్టీ కృషిచేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేష్, ధర్మరాజు, రాజేష్, వడ్డమాను చిన్నయ్య, జి దాసు తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో బావి మోటర్ మాయం



**కొత్తపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః** మండలంలోని ఎదురుపాడు గ్రామంలోని తిమ్మరాజు కుంట చెరువు సమీపంలోని చంద్రశేఖర్‌రెడ్డి పొలంలో బావి వద్ద విద్యుత్ మోటార్‌ను శనివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు దొంగలించారు. నీటి సరఫరా అయ్యే పైపును కత్తిరించి రూ.40 వేలు విలువ చేసే మోటార్‌ను దొంగలించారని బాధితుడు వాపోయారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసినట్లు ఆయన తెలిపారు. గ్రామపొలాల్లో గత మూడు నెలల క్రితం మోటార్‌ల వద్ద విద్యుత్ తీగలను కత్తిరించి దొంగలించారని పోలీసులు పొలాల్లో మోటార్లపై జరుగుతున్న దొంగతనాలపై దృష్టిసారించాలని రైతులు కోరుతున్నారు.

## ఉరుకుంద ఈరన్నస్వామివారి రాజగోపురం నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**కౌతాళం, సెప్టెంబర్22, ప్రభాతవార్త;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామివారి రాజగోపురం నిర్మాణానికి ఆదివారం ఆదోనికి చెందిన భక్తులు మీనాక్షమ్మ వారి భర్త లేట్ అలసందగుత్తి సాయినాథ్‌రెడ్డి పేరుపై రూ.లక్ష విరాళంగా అందించారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం, స్వామివారి శేష వస్త్రము, లడ్డూ, ప్రసాదాలు, బాండు పేపర్ అందించి పూలమాలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఉరుకుంద ఈరన్నస్వామివారిని తమ ఇంటి ఇలవేల్పుగా కొలుస్తున్నామన్నారు. స్వామివారి రాజగోపురం నిర్మాణానికి రూ.లక్ష విరాళంగా అందించాలని మొక్కుకోవడం జరిగిందని, ఇందులో భాగంగానే అందించినట్లు చెప్పారు. ముమ్మందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ జె.కె.మల్లికార్జున, సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్, ఉప ప్రధాన అర్చకులు మహాదేవస్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## దేవనకొండ సిఐగా పి వంశీనాథ్



**దేవనకొండ, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** దేవనకొండ సిఐగా పి వంశీనాథ్ ఆదివారం పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కర్ణాటక మద్యం, పేకాట, మట్కా వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రశాంతమైన గ్రామాల్లో గొడవలు ఘర్షణలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఏవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించే దిశగా పనిచేస్తానని పేర్కొన్నారు.

## సంక్షోభంలోనూ..సంక్షేమ ఫలాలు..!

- కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, ఆలూరు టిడిపి ఇంచార్జ వీరభద్రగౌడ్




**ఆలూరు, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**

సంక్షోభంలోనూ..సంక్షేమ ఫలాలు..అందిస్తున్న సమర్థత గల ప్రభుత్వ ఎన్డిఏ ప్రభుత్వమని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, ఆలూరు టిడిపి ఇంచార్జ వీరభద్రగౌడ్‌లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దహోతూరు గ్రామం నందు ఇది మంచిప్రభుత్వం కార్యక్రమాన్ని మండల కన్వీనర్ అశోక్ యాదవ్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతున్నారన్నారు. వందరోజుల పాలనలో పెంచిన పెన్షన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, అన్నా క్యాంటీన్లు, ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు, డిఎస్‌సి వంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఇది మంచి ప్రభుత్వం ప్రజల మంచి కోరే ప్రభుత్వమని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. అలాగే ఇంటింటికి తిరుగుతూ వందరోజుల పాలన గురించి వివరించి స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వంలో ప్రోటోకాల్ లొల్లి

:- అయోమయంలో అధికారులు



**ఆదోని, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం పాలన వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రంలో ఇది మంచి పాలన అనే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమం చేపట్టాలని అధికారులు ఆదేశించింది. అయితే అందులో భాగంగానే ఆదోని నియోజకవర్గంలో శనివారం ఈ కార్యక్రమం ప్రారంభించారు. అయితే మరుసటి రోజు ఆదివారం ఈ కార్యక్రమం గ్రామ పరిధిలోని దొడ్డనగేరి, గణేకల్ గ్రామాలలో టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలో టిడిపి కరూ ్నలు జిల్లా పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి భూపాల్‌చౌదరి, తెదేపా మాజీ ఇంచార్జ గుడిసె కృష్ణమ్మలు పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమంలో మరికొందరు పాల్గొన్నారు. దీంతో అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని టిడిపి నాయకులు ఆరోపించారు. ఆదివారం ఆటోని మున్సిపల్ గ్రౌండ్ నందు ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు ప్రోటోకాల్ పాటించకుండ స్టేజ్‌పై అనధికారులను కూర్చోబెట్టారని టిడిపి నాయకులు ఆరోపించారు. దీంతో మున్సిపల్ అధికారులకు ఈ కార్యక్రమానికి ఎవరిని పిలవాలో ఎవరిని పిలవకూడదు అనే అయోమయంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా కూటమి ప్రభుత్వం రావడంతో అన్ని పార్టీల ఇంచార్జలను నాయకులు పిలవాలని, నాయకులను పిలిస్తే బాగుంటుందని వివిధ పార్టీ నాయకుల అభిప్రాయం.

## ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలి

:- ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి



**ఆలూరు, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. ఆదివారం తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని ఎమ్మెల్యే విరుపాక్షి దంపతులు, వైకుంఠం మల్లికార్జునచౌదరి దంపతులు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రైతన్న ఇదేం పని అన్నా..!

**- రోడ్డుపై ధాన్యం ఆరబోత... పొంచి ఉన్న ప్రమాదం...**

**- కల్లాల్లో, ఆరుబయట ప్రదేశాల్లో ఆరబోయాల్సిన ధాన్యం రోడ్లపై ఆరబోత**

**గడివేముల, సెప్టెంబర్22, ప్రభాతవార్త;** రైతే రాజు రైతే దేశానికి వెన్నెముక అనేది నానుడి. అయితే మండలకేంద్రమైన గడివేములనుంచి జిల్లా కేంద్రం నంద్యాలకు వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డుపై రైతన్నలు సోయాబీన్ ధాన్యాలను ఆరబోశారు. సోయాబీన్ ధాన్యం కుప్పలు సగం రోడ్డు వరకు ఉండడం, వాటి వద్ద రాళ్లు పెట్టడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నా యని వాహనదారులు వాపోతున్నారు. వాటిని గమనించకుండా ఏమరపాటుతో ప్రయాణం చేస్తే ఆస్పత్రి పాలవాల్సి ందేనని, అలాగే రాత్రి సమయాల్లో ధాన్యం కుప్పలను అలాగే వదిలేసి వాటి వద్ద రోడ్డుపై పెద్దపెద్ద రాళ్లు ఉంచడంతో వాటిని గమనించకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని తెలి పారు. ధాన్యం కుప్పలు రాత్రి వేళల్లో కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే ఆస్కారం లేకపోలేదు. ముఖ్యంగా ద్విచక్రవాహన దారులు ప్రమాదాలబారినపడే అవకాశాలు ఉన్నాయి. రోడ్లపైన ధాన్యం ఆరబోయకుండా అధికారులు



చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండలకేంద్రమైన గడివేములలో వివిధశాఖల్లో పనిచేసే మండలాధికారులు నిత్యం నంద్యాల నుంచి గడివేములకు అదే రోడ్డుపై ప్రయాణాలు సాగిస్తున్నప్పటికీ ఏ అధికారి కూడా ఎవరికి పట్ట నట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటు న్నారు. ఇప్పటికైనా ప్రమాదాలు జరగకముందే అధికారులు రైతన్నలను అప్రమత్తం చేసి ధాన్యం కుప్పలను కల్లాల్లో, ఆరుబయట ప్రదేశాల్లో, ఖాళీ స్థలాల్లో ఆరవేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## సంక్షోభంలోనూ ప్రజలకు అండగా నిలిచిన ప్రభుత్వం

**జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతులపాడు గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ పల్లె నిర్మలమ్మ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పరిపాలనకు సంభంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే సంక్షోభసమయంలో కూడా సంక్షేమ పథకాలు అంధించి ప్రజలకు అండగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

**నందికొట్కూరు, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:** పట్టణంలో విరివిగా మొక్కలు నాటి వాఠిని సంరక్షించే భాధ్యతను తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఆదివారం స్తానిక హౌసింగ్‌బోర్డు కాలనీలోని వీధులలో వార్డు ఇన్‌చార్జులు లింగమయ్య, మల్లికార్జునరెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఇళ్ళ ముందర నాటిని మొక్కలను ప్రతి ఇంటి యజమాని వాటిని సంరక్షించే భాద్యత తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.



## బాధితా కుటుంబానికి ఆర్థిక భరోసా



**గడివేముల, సెప్టెంబర్22, ప్రభాతవార్త;** ఆళ్లగడ్డ గ్రామానికి చెందిన నీలి రామచంద్రుడు(42) ఈనెల 1వ తేదీన హఠాత్తుగా గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఈ మేరకు బాధితా కుటుంబానికి పలువురు నాయకులు ఆదివారం ఆర్థిక సాయం అందించారు. బాధితా కుటుంబానికి గడివేముల మండలం బలిజ సంఘం నాయకులు రూ.45 వేలు, మండలంలోని జనసేన పార్టీ నాయకులు రూ.20 వేలు మొత్తంగా రూ.65 వేలు నగదును బాధితా కుటుంబానికి అందించారు. మృతుడి కుమార్తె పేరుమీద బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు రంగస్వామి, వెంకటేశ్వర్లు, సతీష్, మద్దిలేటి, రమేష్, మల్లి, రవి, మహేష్, గడివేముల మండల జనసేన నాయకులు ధరణి, చంద్రమోహన్, మహమ్మద్‌రఫీ, సురనాగేశ్వర్‌రెడ్డి, సతీష్, ఫరూక్, జి.ప్రభాకర్, కామిని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి అలవాట్లను నేర్పడానికి ట్యూషన్ సెంటర్లు దోహదపడుతాయి

**- ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు క్రాంతి చైతన్య**

**నంద్యాల,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:** నంది విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ట్యూషన్ సెంటర్ వారిలోలని మార్పు కు దోహదపడుతుందని గుండెవ్యాధి నిపుణులు డాక్టర్.క్రాంతి చైతన్య అన్నారు. ఆదివారం నంద్యాల రైల్వే గుడ్ షెడ్స్ ఏరియాలో ఏ.కె.గోపాలన్ భవన్లఓ అక్కడి పేద పిల్లలకు ఏర్పాటు చేసిన ఉచిత ట్యూషన్ సెంటర్‌ను ఇండస్ గుండె జబ్బుల ఆస్పత్రి నిర్వాహకులు ప్రముఖ కార్డియాలజిస్తు డా.క్రాంతి చైతన్య ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు విద్యా ప్రధానమైందని,పేద విద్యార్థుల కొరకు నంది విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచితంగా ట్యూషన్ సెంటర్‌ను ప్రారంభించి చేయూతను ఇవ్వడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నంది విజ్ఞాన కేంద్రం నాయకులు జి.బాస్కర్, ఏ.నాగేంద్రప్రసాద్, జనవిజ్ఞాన వేదిక జిల్లాల నాయకులు గోపాల్, యూటిఎఫ్ నాయకులు రమణ, చిన్నయ్య, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి ఎం.ఆర్.నాయక్ తదితరులు పాలల్గొన్నారు.



## చామంతి నా సంగతేంటి



**ఆలూరు రూరల్, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** ఆలూరు మండలం హులేబీడు గ్రామంలో బసవరాజు అనే రైతు ఎనిమిదెకరాల్లో ఛామంతి, బంతి పూలను సాగు చేస్తున్నారు. బెంగుళూరు నుండి సీడ్ తెచ్చుకుని మూడు నెలలు నర్సరీలో కష్టపడి పండించిన కష్టానికి ఫలితం లేకుండా ఉందని రైతు బసవరాజు ఆవేదన చెందారు. ఎనిమిదెకరాలను కౌలుకు తీసుకుని బంతిపూలను సాగు చేస్తున్నానని ఒక ఎకరాకు రూ.30వేల నుండి రూ.50వేలు ఖర్చు వస్తుందని బసవరాజు తెలిపారు. ఎనిమిదెకరాలకు రూ.5లక్షల దాకా ఖర్చు వస్తుందని మొట్టమొదటిసారిగా కౌలుకు తీసుకుని ఈ పంటను సాగు చేస్తున్నానని ఆయన తెలియజేశారు. అకాల వర్షంతో పంట నష్టపోవడంతో అటు వ్యవసాయాధికారులు మరియు రైతు కేంద్రానికి పలుమార్లు పంట నష్టం జరిగిందని నమోదు చేయాలని అధికారులకు మొర పెట్టుకున్నా ఎలాంటి నివేదిక పంపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని రైతు బసవరాజు ఆవేదన చెందారు. నాకు తెలిసిన మందులు 28.28.13 మరియు కోరోజన్ వాడుతునా న్నని వాటి ద్వారా ఎలాంటి ఫలితం లేకపోవడంతో చేసేదేమిలేక పంటను దున్ని వేయాలని అనుకుంటున్నట్లు రైతు బసవరాజు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నివేదిక తయారుచేసి నష్టపరిహారం అందేలా చూడాలని రైతు బసవరాజు కోరుతున్నారు.

## కొత్తపల్లి మండలంలో మెట్టభూములకు సాగునీరు ఇవ్వాలి



**కొత్తపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః** శ్రీశైలం బ్యాక్‌వాటర్ పక్కనే ఉన్నా కొత్త్ పల్లి మండలంలో నందికుంట, బావాపురం, వీరాపురం, కొత్తపల్లి, దుద్యాల, జడ్‌వారిపల్లె, గోకవరం, లింగాపురం గ్రామాల్లో సారవంతమైన మెట్టభూములు ఉన్నా సాగునీరు లేక ప్రతిసంవత స్రం రైతులు నష్టపోతున్నారని అన్నారు. సంగమేశ్వరం వద్ద బ్యాక్‌వాటర్‌పై ఎత్తిపోతల పథకాని ఏర్పాటుచేసి మెట్టభూములకు సాగునీరు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్, జిల్లా నాయకులు ఎం వీరన్న ప్రభుత్వాన్ని కోరారు. వారు ఆదివారం మండలంలోని దుద్యాల గ్రామంలో రైతులనుద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానాలు అమలు చేయాలని, రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఇవ్వాలని, తుఫాన్ భారీ వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం, మొక్కజొన్నకు ఎకరాకు రూ.30 వేలు ఇవ్వాలని, రైతులపై ఉన్న అన్నిరకాల అప్పులనురద్దుచేయాలన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు వల్ల మద్రాసు నగరానికి తాగునీరు మన రా ష్ట్రంలో కొన్ని జిల్లాల్లో లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇస్తున్నారు. కానీ కరెంటు మోటర్లకు మీటర్లు బిగించకుండా జీఓ 22 రద్దుచేసి వ్యవసాయానికి ఉచితంగా కరెంటు కొనసాగించాలని చిన్న సన్నకారు రైతులందరికి నెలకు రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని రైతుల అనుభవంలో ఉన్నభూములను సక్రమంగా అన్‌లైన్‌లో ఎక్కించాలని ఈసమస్యల పరిష్కారానికి ఈనెల 25న కొత్తపల్లి తహాశీల్దార్ కార్యాలయం దగ్గరకు రైతులందరు రావాలని ధర్నాలు రైతులందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో దుద్యాల ఉస్మాన్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## మాలమల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**హొళగుంద,సెప్టెంబరు 22,ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. దేవరగట్టులో భక్తులు మాలమల్లేశ్వర స్వామిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మల్లయ్య స్వామి,మహేష్ స్వామిలు స్వామి వారికి అభిషేకం,బిల్వార్చన,బండారుఅర్చన,అమ్మవారికి కుంకుమార్చన,ఆకుపూజ,మహా మంగళారతి తదితర పూజలు నిర్వహించారు. భక్తులు కుంకుమ,బండారు ప్రతి మెట్టుకు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

## గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నాం

**- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్**

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః** గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు వుస్సేన్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బి క్యాంపులోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు వుస్సేన్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్బంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు మాట్లాడుతూ గిరిజన పిల్లల హక్కుల కోసం ఎస్టీ కమిషన్ ముందుండి పోరాటం చేయడం జరుగుతుందన్నారు. గిరిజన సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసి అందులో ఏమైనా సమస్యలు ఉన్నయెడల వాటిని పరిష్కరించే దిశగా కమిషన్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వసతి గృహంలోని బాత్‌రూంలు, టాయిలెట్స్‌ను పరిశీలించి ప్రతిరోజు బాత్‌రూంలు, టాయిలెట్స్ శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదేశించారు. మెను ప్రకారం ఆహారం అందిస్తున్నారా? తాగునీరు ఎలా ఉంది? ఏమైన ఆరోగ్య సమస్యలు వస్తే ఎఎన్ఎం ఏవిధంగా చికిత్సలు అందిస్తున్నారనే విషయాలను విద్యార్థులను అడిగి కమిషన్ సభ్యుడు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం నుండి స్కూల్ యూనిఫాం ఎన్నిజతలు వస్తున్నాయి? వాటిని కుట్టించుకోవడానికి అయ్యే ఖరు్చ ఏవరు ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. తెలుగు, హిందీ, ఆంగ్లబాషలను పూర్తిస్థాయిలో నేర్చుకోవాలన్నారు. తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులను కూడ గౌరవించాలని వారు నేర్పించిన బాటలోనే నడవాలన్నారు. విద్యార్థులు వారికి వచ్చిన సబ్జెక్టులను ఇతరులకు నేర్పడం ద్వారా సబ్జెక్టుపై మరింత అవగాహన వస్తుందన్నారు. విద్యార్థులను లేదా వారి తల్లిదండ్రులకు ఏ సమస్య ఉన్నా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎన్‌సిఎస్‌టి. జిఆర్ఎం.జిఓవి.ఇన్‌లో ఫిర్యాదు చేసినట్లయితే వాటిపై తప్పనిసరిగా చర్యలు తీసుకొని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వసతి గృహానికి అదనపు తరగతులు, ప్లే గ్రౌండ్, వివిధ సబ్జెక్టులకు టీచర్ల కొరత ఉందని స్టడి ల్యాబ్స్, పిఈటి టీచర్‌లేరనే విషయాన్ని విద్యార్థినిలు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకురాగ వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని విద్యార్థినిలకు తెలిపారు. అనంతరం గిరిజ సాంప్రదాయ నృత్యాలతో విద్యార్థినిలు ఆకట్టుకున్నారు. అనంతరం స్థానిక పోస్టాఫీసులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఇంచార్జి గిరిజన సంక్షేమ అధికారి రంగలక్ష్మీదేవి, గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీగురప్ప, ఎస్టీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ కార్యకర్త మృతికి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సంతాపం

**బనగానపల్లె, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం చిన్నరాజుపాలెం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త చెకుముకి రామకృష్ణయ్య(62) గుండెపోటుతో ఆదివారం మృతి చెందడం జరిగింది. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన నివాసానికి చేరుకుని రామకృష్ణయ్య భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పిం చారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాటసాని రామిరెడ్డి వెంట పసుపల గ్రామ సర్పంచ్ మోహన్ బాబు, వైసీపీ నాయకులు ఈశ్వర్ నాయక్, డి.పాపన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పర్యాటక రంగంపై వక్తృత్వ క్విజ్ పోటీలు

**నంద్యాల,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**

ఈ నెల 27 తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవ సంధర్భాన్ని పురస్కారించుకొని కళాశాల,పాఠశాల విద్యార్థులకు వకృత్వ , క్విజ్,డ్రాయింగ్, విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లుగా జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల టూరిజం డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో పర్యాటక, శాంతి అనే అంశం, వకృత్వపోటీ ప్రముఖ పర్యాటక ప్రదేశాలపై నిర్వహించబడుతాయన్నారు. ప్రపంచ, భారత్ ఆంధ్రప్రదేశ్ టూరిజంలపైన నిర్వహించబడుతున్న ఈ పోటీల్లో విద్యార్థులు విరివిరిగా పాల్గొనాలని ఆయన తెలిపారు. ఎంపిక కాబడిన వాటికి 24వ తేదీన ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేయబడుతాయని ఆయన తెలిపారు. వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు 7995087089,8297098022 సంప్రధించాలని తెలిపారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**బనగానపల్లె, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీరవోలు గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమ మద్యం విక్రయిస్తుండడంతో అరెస్ట్ చేసినట్లు నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య ఆదివారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన చాకలి నడిపి వెంకటేశ్వర్లు అక్రమంగా మద్యం వి క్రయిస్తున్నడన్న సమాచారం మేరకు దాడిచేసి 10 క్వార్టర్స్ బాటిళ్లు స్వాధీనం చేసుకుని నిందితుడి పై కేసు నమోదుచేసి అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## అనుమతి లేని టపాకాయలు స్వాధీనం

**- సీఐ కృష్ణయ్య యాదవ్**

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్22, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక కొండపేటలో నివాసముండే రాజప్రసాద్ అనే వ్యక్తి నివాసంలో అనుమతిలేని టపాకాయలను ఆదివారం స్వాధీనం చేసుకున్నట్లు బనగానపల్లె అర్బన్ సీఐ కృష్ణయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ తెలిపిన వివరాల మేరకు అందిన సమాచారం మేరకు కొండపేటలో నివాసముండే రాజప్రసాద్ ఇంట్లో సుమారు రూ.52వేలు విలువ చేసే అనుమతిలేని టపాకాయలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు ఇళ్లల్లో ఉంచుకోకూడదని సీఐ సూచించారు. ఇళ్లల్లో నిలువ ఉంచుకోవడం వల్ల ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదాలు సంభవించి ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు. కావునా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి అనుమతులు లేకుండా జనావాసాలకు దగ్గరగా టపాకాయలు, ఇతర పేలుడు పదార్థాలు నిలువ ఉంచినట్లయితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ కృష్ణయ్య యాదవ్ హెచ్చరించారు.



## అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు చేయండి

**పాములపాడు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన పాములపాడులో అందబ్కేర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే జయసూర్యకు ఎమ్మార్పీఎస్ నాయకులు స్వాములు, ప్రతాప్, మాల మహానాడు నాయకులు అంకన్నలు వినతిపత్రం అందజేశారు. ఆదివారం పాములపాడుకు వచ్చిన ఎమ్మెల్యే జయసూర్యను కలిసి అంబేద్కర్ భవననిర్మాణం గురించి వివరించారు. పాములపాడులో సర్వేనం.59లో 2019లో 13 సెంట్ల స్థలాని్న కేటాయించారని తెలిపారు. అయితే ఆ స్థలంకు సంబంధించి సరిహద్దులు చూపించలేదన్నారు. భవన నిర్మాణానికి కావాల్సిన నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి సహకరించాలని కోరారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**నందికొట్కూరు,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో రైతులు మొక్కజొన్న పంటను కోసి ఆరబెట్టారని ఆరు దళారుల చేతిలో మోస పోకముందే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు పి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం రైతులు ఆరబెట్టిన పంటలను రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు దళారీ వ్యాపారస్తులు ఎలాంటి లైసెన్స్ లేకుండా అంతా కుమ్ముక్కుగా ఏర్పడి రైతుల నుండి రూ. 2800 లు ఉన్న ధరను తగ్గించేందుకు దళారీలు కుట్రలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న రైతులను దృష్టిలో పెట్టుకొని మధ్య దళారీల చేతిలో మోసపోకుండా కింటాలు ధర రూ.4 వేలకు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏసన్న, సోమన్న, రామకృష్ణ, సిద్దూ, ఖాదర్‌బాషా, లింగన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్,ఎస్ జెండా మాదిగల ఆత్మగౌరవానికి అండ

**:- ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ**

**:- ఏపి ఎమ్మార్పీఎస్,ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగ**

**తుగ్గలి,సెప్టెంబరు 22,ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్,ఎస్ జెండా మాదిగల ఆత్మగౌరవంగా బతికేందుకు అండగా ఉంటుందని ఎమ్మార్పీఎస్,ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ సంజయ్ మాదిగ,ఎమ్మార్పీఎస్,ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఆ గ్రామ మాదిగలు తిర్నంపల్లి వెంకటేష్,మండగిరి రామాంజనేయులు,ఎముక రామకృష్ణ,చిట్యాల రంగనాయకులు,ఇనుము రవీలు ఐక్యమత్యంతో(ఎమ్మార్పీఎస్,ఎస్) మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్,ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ,ఎమ్మార్పీఎస్,ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారికి రాంపల్లిలోని మాదిగలు డప్పు వాయిద్యాల మధ్య కేరింతలు కొడుతూ బాణసంచా కాలుస్తూ,పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మార్పీఎస్,ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ సంజయ్ మాదిగ,ఎమ్మార్పీఎస్,ఎస్ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలు ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు తమ పిల్లలను ఉన్నతంగా చదివించుకోవాలన్నారు. గ్రామాలలో కుల వివక్షత అంటరానితనం నిర్మూలన కోసం తాము ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. కుల వివక్షత,అంటరానితనం నిర్మూలన కోసం పోలీస్ అండ్ రెవెన్యూ అధికారులు జస్టిస్ పుల్లయ్య కమీషన్ సిఫారసులు అమలు పరిచి గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవం జరిపి దళితులకు చట్టాలపై అవగాహన కల్పించి దాడులను,దౌర్జన్యాలను,హత్యలను,హత్యాచారాలను నివారించి స్వేచ్ఛ,సమానత్వం కొరకు అధికారులు కృషి చేసి కుల వివక్షత అంటరానితనం గ్రామాలలో నిర్మూలించి దళితులకు అన్ని విధాలుగా రెవెన్యూ అండ్ పోలీస్ అధికారులు అండగా ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎస్ జిల్లా అధ్యక్షుడు గిడ్డయ్య మాదిగ,నంద్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు మాదిగ,కర్నూలు జిల్లా కార్యదర్శి మద్దిలేటి,అధికార ప్రతినిధి రామాంజనేయులు మాదిగ,వెల్దుర్తి మండల అధ్యక్షుడు మద్దిలేటి మాదిగ,మద్దికెర మండల అధ్యక్షులు ఆంజనేయులు మాదిగ,తుగ్గలి మండల అధ్యక్షుడు రాజశేఖర్ మాదిగ,రాంపల్లి గ్రామంలోని మాదిగలు,ఎమ్మార్పీఎస్,ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విక్టర్ కుటుంబాన్ని కలిసిన పత్తికొండ ఎమ్మెల్యే కె.ఇ.శ్యాంబాబు

**నందికొట్కూరు,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:** మల్యాల ఎత్తిపోతల పతకం నీటిని పరిశీలించేకు ఆదివారం వచ్చిన రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామనాయుడును పత్తికొండ ఎమ్మెల్యే కె.ఇ.శ్యాంబాబు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసేందుకు నందికొట్కూరుకు వచ్చారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే తమ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు అయిన టిడిపి నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జ్ తమ్మడపల్లె విక్టర్ ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులతో కలిసారు. ఈ సంధర్భంగా తమ్మడపల్లి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను, టిడిపి నాయకుడు తుగ్గలి నాగేంద్రను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శేఖర్, రిటైర్డ్ ఎస్సై జాన్, నవీన్, ప్రసాద్, ఆనంద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## వరదబాధితులకు గ్రామీణ వైద్యుల సంఘం భారీ విరాళం

**వెలుగోడు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః** ఇటీవల సంభవించిన వరదలకు నష్టపోయిన వరదబాధితులకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అండగా నిలిచింది. శనివారం విజయవాడలో ఆర్ఎంపీడబ్ల్యుఏ రాష్ట్ర కార్యాలయంలో రూ.3.20 లక్షల నగదు, కిరాణ వస్తువులు తోటి గ్రామీణ వైద్యులు 161 మందికి అందజేశారు. వెలుగోడు మండల అధ్యక్షులు నాగశేషులు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సంక్షేమం సంఘం నంద్యాల జిల్లా సహకారంతో వరదబాధితులైన గ్రామీణ వైద్యులను ఆదుకోవడం జరిగిందని తెలిపారు. ఆర్ఎంపీలు, పిఎంపీలు, ఆయుష్ డాక్టర్లు తదితరులు బాధితులకు అండగా నిలిచారని తెలిపారు.


## రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపిక

**మాధవరం(మంత్రాలయం),సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం భోజరాజు ఆదవారం విలేకరులకు తెలిపారు.కర్నూలులో జరిగిన అండర్-17 జిల్లాస్థాయిపోటీల్లో అఖిల,యువరాజు అదేవిధంగా అండర్-14లో దినేష్ స్టాండ్‌బై ప్లేయర్‌గా బెన్‌హర్ అనే క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.వీరిని హెచ్ఎంతో పిడి రాజశేఖర్ ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలను చేపట్టాలి

**- ఎస్టీయు జిల్లా అధ్యక్షులు గోకారి**

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 22, ప్రభాతవార్తః** విద్యాశాఖలో మున్సిపల్ ఉపాధ్యాయు లకు సంబంధించిన జిఓ నం.84ను వెంటనే సవరించి మున్సిపల్ ఉపాధ్యాయు లకు పదోన్న తులు, బదీలు చేపట్టాలని ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టికె జనార్ధన్, సీనియర్ నాయకులు డి సుధీర్, ముదసిర్ అహ్మద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సలాంఖాన్ ఎస్టీయు భవన్ నందు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖలో మున్సిపల్ ఉద్యోగులకు సంబంధించి జిఓ నం.84ను సవరణ చేసి సర్వీసు నిబంధనలు రూపొందించాలని ఇతర అన్ని మేనేజ్‌మెంట్‌లలో జీఓ నం.117 ప్రకారం బదిలీలు, పదోన్నతులు చేపట్టారని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కూడ 117కు అనుగుణంగా ఉన్నత పాఠశాలల్లో 3, 4, 5 తరగతుల విలీనం జరిపి మున్సిపల్ ఉద్యోగులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టలేదని, విద్యార్థుల సంఖ్య పెరిగి ఉపాధ్యాయుల కొరత ఉన్నందున వెంటనే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పదోన్నతులు, బదిలీల ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్లు దేవదాసు, సురేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



**Form No.3**
**[See Regulations-15 (1) (a)]**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-2)**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500 001**
**O.A. No. 213 OF 2024**
**Summons under sub-section (4) of Section 19 of the Act, Read With Sub-Rules (2A) of Rule 5 of the Debt Recovery Tribunal Procedure Rules, 1993**
**ICICI BANK LIMITED**
**VS**
**NADHI BIO PRODUCTS PRIVATE LIMITED and others**

To,
**01. M/s. NADHI BIO PRODUCTS PRIVATE LIMITED,** Represented by its Managing Director, Vasavi MPM Grand, Unit No.1203A, 11th Floor, Level-12, Yellareddyguda, Ameerpet, Hyderabad-500 073.
**02. B. KRISHNA KANTH,** S/o. Sri Bitta Kataiah, H.No.18-10/2-11/1, 7th Lane First House, Keddareswara Peta, VIJAYAWADA-520 003.
**08. E.NAGESHWARA REDDY,** H.No. 30/686 B29 & 30/686 B29-B, Bommala satram Center, NANDYAL-518 501
**09. E. TIRIPEM REDDY,** H.No.30/686 B29 & 30/686 B29-B, Bommalasatram Center, NANDYAL-518 501.
**14. M/s. LABIT AGRO PRIVATE LIMITED,** Represented by its Authorized Officer, H.No.112, EWSH, Saidabad Post, New Santoshnagar Colony, HYDERABAD-500 059.

**SUMMONS/SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS, O.A. No.213 of 2024 is listed before Registrar, DRT-II on 19.09.2024.
WHEREAS this Hon'ble Tribunal-2 is pleased to publish the summons/ notice on the said Application under Section 19 (4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.8,14,38,954.91ps.
In accordance with sub-section (4) of section 19 of Recovery of Debts Due to the Banks and Financial Institutions the Act, 1993, you, the defendants are directed as under :-
i. To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted,
ii. To disclose particulars of properties or assets other then properties and assets specified by the applicant under serial number 3A of the original application,
iii. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties,
iv. You shall not transferred by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclose under serial number 3A of the original application without the prior approval of the Tribunal,
v. You shall not be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest
vi. over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before **Registrar** on **29.10.2024 at 10:30 A.M.** failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the **20th day of SEPTEMBER, 2024.**

**REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL-2, HYDERABAD**

# రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత ఎక్కడా..?

## - నిర్మాణాలకు రూ.6.79లక్షలు మంజూరు
## - నాసిరకం నిర్మాణాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**కోడుమూరు,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు నుంచి గూడూరు వరకు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనా పథకం కింద 10.60 కి.మీటర్లకు వేసే రోడ్డు నిర్మాణాలకు అప్పటి ప్రభుత్వం 6కోట్ల 79 లక్షల రూపాయలు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ పనులను వైఎమ్మార్ అనే కంపెనీ టెండర్ దక్కించుకుంది. ఆ నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణాలు ప్రారంభం నుంచి నత్తనడకగా సాగాయి. ఈ నిర్మాణాల్లో గత నెల రోజుల కిందట బి.టి రోడ్డును వేసేందుకు కాంట్రాక్టర్ పనులు చేపట్టారు. అయితే నిర్మాణాలపై ప్రారంభం నుంచే స్థానికుల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకించారు. అయినా స్థానికుల గోడును పట్టించుకోకుండా రోడ్డు నిర్మాణాలను పూర్తి చేసి చేతులు దులుపుకోవడం శోచనీయం. ఇలా నాసిరకంగా వేసిన బి.టి రోడ్డుకు అప్పుడే అడుగడుగునా గుంతలమయంగా మారడం గమనార్హం. ఈ రోడ్డు నిర్మాణాలు వేసి నెల రోజులు తిరగక ముందే అడుగడుగునా గుంతలుగా మారడంతో వీటిని చూసిన కాంట్రాక్టర్ గత రెండు రోజుల నుంచి గుంతలు ఏర్పడిన ప్రాంతాలలో చకచకగా వాటిని పూడ్చే పనులకు దిగడం శోచనీయం. రోడ్డు నిర్మాణాలను ప్రారంభించిన రోజు నుంచే గూడూరు మండలంలోని చనుగొండ్ల గ్రామ ప్రజలంతా వ్యతిరేకించినా .. అటు వైపు కోడుమూరు పంచాయతీరాజ్ సబ్‌డివిజన్ అధికారులు అటువైపు రాక పోవడం గమనార్హం. ఇలా రోడ్డు నిర్మాణాలు నాసిరకంగా మారినా వాటిని ప్రోత్సహించిన పంచాయతీరాజ్ అధికారులపై వెంటనే విచారణ చేపట్టాలని కూడా ప్రజలంతా రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. నాసిరకంగా వేసిన రోడ్డు నిర్మాణాలకు కాంట్రాక్టర్‌తో అధికారులు చేతులు కలపడంతోనే గూడూరు రోడ్డు నిర్మాణాలు దెబ్బతిన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. నాసిరకం రోడ్డు పనులకు కాంట్రాక్టర్‌కు ఇంకా పూర్తి బిల్లు రావాల్సి ఉందేమో ..? అందుకేనేమో..! గత రెండు రోజుల నుంచి చకచకగా గుంతలకు అతుకులు వేసే పనులకు పూనుకోవడం శోచనీయం. ఏది ఎమైన నాసిరకంగా మారిన రోడ్డు నిర్మాణాలను ప్రతి రోజు ఈ మార్గాన వెళ్లే వాహనచోదకులంతా నవ్వుకునే పరిస్థితులు నెలకొనడం విచారకరం.

**నాసిరకం రోడ్లపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం :** రోడ్డు నిర్మాణాలపై ఎలాంటి క్వాలిటీ లేకుండా నిర్మించిన రోడ్డు నిర్మాణాలపై తాము త్వరలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చనుగండ్ల గ్రామ ప్రజలు తెలిపారు. అంతే గాక నాసిరకంగా చేపట్టిన రోడ్డు నిర్మాణాలకు కాంట్రాక్టర్‌తో చేతులు కలిపిన పంచాయితీరాజ్ అధికారులపై కూడా విచారణ చేపట్టి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే.. తాటతీస్తాం..!

**- కల్లుకుంట గ్రామాన్ని సబ్ కలెక్టర్ భరద్వాజ్‌తో కలిసి సందర్శించిన డీఎస్పీ ఉపేంద్రబాబు**
**- ఇరువర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చిన సబ్ కలెక్టర్,డీఎస్పీ**



**పెద్దకడుబూరు,సెప్టెంబరు 22,ప్రభాతవార్త**
పిల్లలు తప్పులు చేస్తే చట్టానికి అప్పజెప్పాలని అలాకాకుండ కులాంతర వివాహం చేసుకున్నాడని ఇళ్ల మీదకు వెళ్లి దాడులు చేసి చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే తాటతీస్తామని డిఎస్పీ ఉపేంద్రబాబు హెచ్చరించారు. ఆదివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదోని సబ్ కలెక్టర్ భరద్వాజ్,ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు, కోసిగి సిఐ మంజునాథ్,ఎస్ఐ నిరంజన్‌రెడ్డిలు కల్లుకుంట గ్రామాన్ని సందర్శించి దాడికి గల కారణాలు ఇరువర్గాలను అడిగి తెలుసుకున్నారు. ఇరువర్గాలను పిలిపించి వేరువేరుగా కౌన్సిలింగ్ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండ చూసుకోవాలని గ్రామస్తులను కోరారు. అనంతరం డిఎస్పీ ఉపేంద్రబాబు విలేకర్లతో మాట్లాడుతూ చట్టం ఎవరికి చుట్టం కాదని అనవసరంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా..ఒక వర్గం ఇంకో వర్గంపై దాడులు చేసినా..కఠిన చర్యలు తప్పవని గ్రామస్తులందరు ఒకరికొకరు స్నేహంగా మెలగాలన్నారు. దళిత గోవిందమ్మ దాడి కేసులో సమగ్ర విచారణ జరుగుతుందని తప్పు చేసిన వారు ఎంతటివారైనా చట్టం ముందు తప్పించుకోలేరన్నారు. గ్రామంలో పోలీస్ పికెటింగ్ కొనసాగుతుందని ఎవరు కూడా పోలీస్ నిబంధనలు అతిక్రమించవద్దన్నారు.

# టిడిపి పాలనలో ఆత్మహత్యలు ఎక్కువయ్యాయి

**- ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**



**చిప్పగిరి,సెప్టెంబరు 22,ప్రభాతవార్త**
రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి అయిన తర్వాత రైతు ఆత్మహత్యలు ఎక్కువయ్యాయని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. ఆదివారం ప్రభాతవార్తతో ఆయన చరవాణి ద్వారా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రైతు ఆత్మహత్యలు పెరిగాయన్నారు. ఇందులో భాగంగా చిప్పగిరి మండలం బంటనహాల్ గ్రామంలో మొన్న రాత్రి బోయ నాగరాజు అనే యువకుడు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని ఆందోళన చెందారు. వెంటనే బోయ నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులను ఆదుకుని రైతులకు ఇన్సూరెన్స్,సబ్సిడీ బ్యాంకు ఖాతాలకు జమచేసి రైతుబాంధవుడుగా నిలిచాడన్నారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేక తిరుపతి లడ్డూ రాజకీయ వ్యవహారంతో ప్రజలను మభ్యపెడుతున్నాడన్నారు. ముందుగా సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయాలని పేర్కొన్నారు. వందరోజుల పాలన ఇది మంచి ప్రభుత్వం అంటూ ప్రజల్లోకి వెళ్లి ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేశారో లేదో తెలియజేయాలన్నారు. ప్రజలు కుటిల రాజకీయాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే బెదిరింపులకు అధికారులు భయపడొద్దు..!

**- వందరోజుల్లోనే చంద్రబాబు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు: రాఘవేంద్రరెడ్డి**



**పెద్దకడుబూరు,సెప్టెంబరు 22,ప్రభాతవార్త**
వైసిపి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి బెదిరింపులకు అధికారులు ఎవరు భయపడొద్దని,ఇది మా ప్రభుత్వం..గత ఐదేళ్లుగా ప్రభుత్వం రావడానికి కృషి చేసిన తమ కార్యకర్తలకు పనులు చేయాలని..రాష్ట్రంలో వందరోజుల్లోనే సిఎం చంద్రబాబునాయుడు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం మండల పరిధిలోని కంబలదిన్నె గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జిల్లా స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టిడిపి మండల కన్వినర్ బసలదొడ్డి ఈరన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం వందరోజుల్లో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి కరపత్రాలు అందచేశారు. అనంతరం గ్రామ సచివాలయం దగ్గర ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో వైసిపి నాయకుల అరాచకాల వల్ల నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని వచ్చే ఐదేళ్లలో నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఇందుకు అధికారులు సహకారం అందించాలన్నారు. సిఎం చంద్రబాబునాయుడు వందరోజుల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఏ రాష్ట్రంలో చేయలేదన్నారు. 1వ తేదీనే వృద్దులు,వికలాంగులకు,ఉద్యోగస్తులు,ప్రభుత్వ పెన్షనర్లకు జీతాలు అందుతున్నాయన్నారు. కంబలదిన్నె గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. బాలనాగిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినా అభివృద్ధి చేయవలసిన బాధ్యత తనపైనే ఉంటుందన్నారు. అనవసరంగా ఎమ్మెల్యే పనుల విషయమై అధికారులను ఇబ్బంది పెట్టకూడదన్నారు. చేతనైతే అభివృద్ధికి సహకరించాలని కోరారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా చేసేందుకు సిఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఆయనకు మనమందరం సహకారం అందించాలన్నారు. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు సిఎం పగలు,రాత్రి కష్టపడ్డారని ఆయన గుర్తుచేశారు. జనసేన,బిజెపి ఇంచార్జ్‌లు లక్ష్మన్న, విష్ణువర్ధన్‌రెడ్డి,టిడిపి మండల నాయకులు యేసేపు, విజయ్‌కుమార్, మల్లికార్జున, అంజినేయులు, కంబలదిన్నె టిడిపి నాయకులు భీమరాయుడు, తాయన్న, మారెప్ప,భాస్కర్,కంపాడు మునెప్ప,బిజెపి నాయకులు పురుషోత్తంగౌడ్,పంచాయతీ కార్యదర్శి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో రైతు ఆత్మహత్య



**గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**
గూడూరు నగర పంచాయితీలోని కొండగేరిలో నివాసముంటున్న జింకల బోయ నల్లబోతుల చిన్న రామాంజినేయులు(37) అప్పుల బాదలు తాళలేక ఆదివారం గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. రామాంజినేయులకున్న రెండు ఎకరాల భూమిపై జీవనం సాగిస్తున్నారు. గత మూడేళ్ల నుంచి పండించిన పంటలకు దిగుబడులు రాక తీవ్ర స్థాయిలో మదనపడుతూ వస్తున్నాడు. ఈ ఏడాది కూడా తన పొలంలో సాగు చేసిన పత్తి నుంచి దిగుబడి రాలేదు. ఇలా ఏటా పంటలకు తెచ్చే అప్పులు పెరిగాయి. అప్పులు ఇచ్చిన వారు నుంచి ఒత్తిడి పెరిగడంతో మనస్థాపనకు గురై పొలంలో గడ్డి మందు సేవించి అపస్మారక స్థితికి చేరుకున్నారు. దీనిని గమనించిన పక్కన ఉన్న తోటి పొలాల రైతులు వెంటనే అక్కడికి చేరుకొని ప్రాణపాయ స్థితిలో ఉన్న రామాంజినేయులను వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రైతు మృతి చెందాడు. మృతునికి భార్య,ఇద్దరు కుమారులున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి సమీక్షించారు. అనంతరం వారు కేసునమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. అప్పుల బాదతో మృతి చెందిన రామాంజినేయుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రాజకీయాలకతీతంగా ప్రజలకు సేవ చేస్తాం



**పాములపాడు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
రాజకీయాలకతీతంగా ప్రజలకు సేవ చేయడానికి ఎర్పడిన ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయ సూర్య అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి అవడంతో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ 100 రోజుల గురించి ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు. మెగా డీఎస్సీ, పెన్షన్ 4 వేల రూపాయలకు పెంపు, అన్నక్యాంటీన్ల ఏర్పాటు, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, నైపుణ్యాభివృద్ధి సంస్థల ఏర్పాటుపై తొలి ఐదు సంతకాలు చేసి రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు దోహదపడ్డారని పేర్కొన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబే అని తెలిపారు. అనంతరం పాములపాడులో ఇంటింటికి తిరిగి పరిపాలనకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి అందించారు. ఎంపీడిఓ గోపికృష్ణ, తహశీల్దార్ సుభద్ర, ఎంపీపీ వర్జీనియా, అయా గ్రామాల సర్పంచ్‌లు, బిజెపి నాయకులు దామోదర్‌రెడ్డి, టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, జనసేన రాము, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం సస్యశ్యామలం కావాలంటే.. వేదావతి,నగరడోన ప్రాజెక్టులతోనే సాధ్యం..

**- ఏపియుడబ్ల్యుజె సెమినార్‌లో ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపి నాగరాజు, పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు**



**ఆలూరు,సెప్టెంబరు 22,ప్రభాతవార్త**
ఆలూరు నియోజకవర్గం సస్యశ్యామలం కావాలంటే..వేదావతి,నగరడోన ప్రాజెక్టులతోనే సాధ్యమని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు,గుంటూరు జిల్లా పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు,ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆలూరు ఏపియు డబ్ల్యుజె ఆధ్వర్యంలో ఆలూరు అభివృద్ధిలో మీడియా,ప్రజాప్రతినిధులు,అధికారుల పాత్ర అనే అంశంపై ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప్‌కుమార్ అధ్యక్షతన సెమినార్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు,ఎమ్మెల్యే రామాంజనేయులు జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం వెనుకబడడానికి ప్రధాన కారణం నీటి వనరులు లేకపోవడం అన్నారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం కోసం సాగునీరు లేకపోవడంతో పంటలు పండక గ్రామీణ ప్రాంత ప్రజలు తమ పిల్లాపాపలతో ఇతర రాష్ట్రాలకు ప్రతి ఏడాది పెద్దసంఖ్యలో వలసలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అలాగే నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరి మండలంలో ఏబిసి కెనాల్ ఆధునీకరణకు కృషి చేస్తామని,హంద్రీనీవాకు తూము ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. నత్తనడకన సాగుతున్న జాతీయ రహదారి పనులు పూర్తి చేసి అలాగే తాగునీటి సమస్య పరిష్కారం కోసం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. ఆలూరు పట్టణంలో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆలూరు ఏపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో జర్నలిస్టులు చేసిన సెమినార్ కార్యక్రమం అభినందనీయమన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కృషి చేద్దామని వారు పిలుపునిచ్చారు. ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ మాట్లాడుతూ కత్తి కంటే కలం గొప్పదని సమాజంలో జరుగుతున్న వాస్తవాలను నిర్భయంగా రాయాలని సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే ప్రజలందరితో కలిసి సమస్యలకు పరిష్కారం కొరకు కృషి చేస్తానన్నారు. డిఎస్పీ వెంకటరామయ్య మాట్లాడుతూ ప్రతిఒక్కరు తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యతో ఏదైనా సాధించవచ్చన్నారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అనంతరం పార్టీలకు అతీతంగా నాయకులు అభివాదం చేశారు. తదనంతరం నాయకులను పూలమాల,శాలువాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఐజెయు నాయకులు గోరంట్ల కొండప్ప,నాగరాజు,ఏపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు నాగరాజుగౌడ్,శ్రీనివాసగౌడ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు కురువ జయరాం,గుమ్మనూరు నారాయణ,చిప్పగిరి మాజీ జడ్‌పిటిసి మీనాక్షినాయుడు,తెదేపా నాయకులు వెంకటేష్ చౌదరి,నారాయణరెడ్డి,సిపిఐ నాయకులు భూపేష్,బిజెపి నాయకులు వెంకటరాముడు,బిఎస్‌పి పార్టీ ఇంచార్జ్ రామలింగ,ఆస్పరి ఎంపిపి సుంకర ఉమాదేవి,న్యాయవాది జీవోత్తమరావు,తాలుక అధ్యక్ష,కార్యదర్శులు సురేష్,చంద్రబాబు,ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రాజేష్,ఆలూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, వీరేష్,ఉపాధ్యక్షులు విరుపాక్షి, బద్రి, సీనియర్ జర్నలిస్టులు వెంకన్న, యశోద్‌కుమార్,అమీర్‌సాబ్, హొలగుంద విలేకర్లు నాగప్ప, రవికాంత్, నాగరాజుగౌడ్, ముదుస్సర్, సంజయ్ కృష్ణ,మహేష్‌గౌడ్, మంజునాథ్, నియోజకవర్గంలోని ఆరు మండలాల ఏపియుడబ్ల్యుజె నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించండి



**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
నగరంలో పలు వార్డుల్లో పేర్కొపోయిన స్థానిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను అదేశించారు. ఆదివారం 13వ వార్డు బంగారుపేటలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం అనంతరం కమిషనర్ రవీంద్రబాబు నగర పాలక అధికారులతో కలిసి మంత్రి వార్డుల్లో విస్తృంగా పర్యటించారు. స్థానికులు తెలిపిన రహదారులు, మురుగుకాల్వల నిర్మాణం, ప్యాచ్‌వర్కులు, పారిశుద్ధ్య పనులకు సంబంధించి స్థానికులు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి టీజీ నగర పాలక అధికారులను అదేశించారు.

# నేడు నగర పాలకలో వినతుల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పాలకకు సంబంధించి ఏదైనా స్థానిక సమస్యలు ఉంటే అర్జీలు ఇవ్వగలరని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి నిర్వహించే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షం..

**- తెదేపా సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు**

**ఆదోని,సెప్టెంబరు 22,ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెదేపా సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు అన్నారు. సిఎం చంద్రబాబునాయుడు,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు ఆదివారం మండల పరిధిలోని దొడ్డనగేరి,గణేకల్ గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సర్పంచ్ పార్వతమ్మ,సచివాలయ ఉద్యోగులతో కలిసి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వందరోజుల్లో తెదేపా చేసిన మంచిని ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఉమాపతినాయుడు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారన్నారు. పించన్లు రూ.4వేలకు పెంచి అవ్వ,తాతల కళ్లల్లో వెలుగులు నింపారన్నారు. అన్నా క్యాంటీన్ల ద్వారా పేదప్రజల కడుపు నింపుతున్నాడన్నారు. త్వరలోనే సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తారన్నారు. నేడు చంద్రన్న పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారన్నారు. తెదేపా నాయకులు భాష, బాబునాయుడు,రంగన్న,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దేవేంద్రప్ప,మాజీ ఎల్‌ఎల్‌సి చైర్మన్ రామస్వామి, శ్రీనివాస్ చౌదరి,మండల అధ్యక్షుడు బసవ రాజు, అయ్యన్న,నాగరాజు,గ్రామ నాయకులు శివప్ప, అన్వేష్, శేకన్న, విరుపాక్షి, ఎల్లప్ప,రంగస్వామి,జెసి బంగారయ్య, బంగారుబాబు, మల్లయ్య, రంగస్వామి,తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి విషయంలో ఘర్షణ.. ఇద్దరికి గాయాలు

**: ఆరుగురి పై కేసు నమోదు**


**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 22, ప్రభాతవార్త**
మండల పరిధిలోని తూడిచెర్ల గ్రామంలో పొలాల్లో సాగునీటి పారించుకునే విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగి భౌతిక దాడులకు తెగబడ్డారు. ఆదివారం జరిగిన ఈ సంఘటనలో ఇద్దరికి రక్తగాయాలు కాగా మరి కొంత మందికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఎల్లపుల్లయ్య, వడ్డె నవీన్‌ల పొలాలకు సాగునీరు పారించుకునే విషయంలో అదే గ్రామానికి చెందిన ధనుంజయగౌడ్, శేఖరగౌడు, నాగేంద్రగౌడు, మహష్ గౌడు, శివశంకరగౌడు, వెంకటేశ్‌గౌడుల మధ్య కొంత కాలంగా తగాదా నెలకొంది. పాత కక్ష్యలు మనుషులో పెట్టుకున్న ధనుంజయగౌడ్, శేఖరగౌడు, నాగేంద్రగౌడు, మహష్‌గౌడు, శివశంకర గౌడు, వెంకటేశ్‌గౌడులు పొలానికి వెళ్లుతున్న ఎల్లపుల్లయ్య,నవీన్‌లను అడ్డుకుని వారిపై కట్టెలు, ఇనుపరాడ్లతో దాడి చేశారు. ఈ దాడిలో ఎల్లపుల్లయ్య, వడ్డె నవీన్‌లకు రక్త గాయాలు కాగా మరికొంత మందికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఎల్లపుల్లయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు ధనుంజయగౌడ్, శేఖరగౌడు, నాగేంద్రగౌడు, మహష్‌గౌడు, శివ శంకరగౌడు, వెంకటేశ్ గౌడులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మినారాయణ



# సాగునీటి ప్రాజెక్టులకు నిధులిచ్చి ఆదుకోండి

**- జలవనరుల మంత్రికి రాఘవేంద్రరెడ్డి విన్నపం**

**మంత్రాలయం,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:**
మంత్రాలయం నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులిచ్చి ఆదుకోవాలని మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడికి విన్నవించారు..ఆదివారం కర్నూలుకు విచ్చేసిన మంత్రితోప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఆర్‌పి ఎత్తిపోతల పథకానికి రూ.1.49 కోట్లు,బసలదొడ్డి పథకానికి రూ.1.76 కోట్లు,దుద్ది పథకానికి రూ.1.02 కోట్లు మొత్తం రూ.4.27 కోట్లు మంజూరు చేయాలని కోరారు.అంతకుముందు మంత్రికి పూలబోకేతో ఘనంగా సన్మానించారు.మంత్రి సానుకూలంగా స్పందిచినట్లు ఆయన పేర్కొన్నారు.వీరివెంట కలెక్టర్ రంజిత్‌భాష ఉన్నారు.



# అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

**చిప్పగిరి,సెప్టెంబరు 22,ప్రభాతవార్త**



మండల పరిధిలోని బంటనహాల్ గ్రామంలో అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బోయ నాగరాజు అప్పుల బాధతో పురుగుల మందు తాగి శనివారం రాత్రి పొలంలో ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు విలేకర్లకు తెలిపారు. విషయం తెలుసుకున్న చిప్పగిరి పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహానికి పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ మృతిచెందిన బోయ నాగరాజు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందచేసి ఆదుకోవాలని కోరారు.

# బిల్లులు రావాలంటే మధ్యవర్తిని.. కలవాల్సిందే..?

**- ఎన్టీఆర్ హౌసింగ్ పెండింగ్ బిల్లుల చెల్లింపులకు మామూళ్ల వసూళ్లు చేస్తున్నట్లు లబ్దిదారుల ఆరోపణ**




**ఆలూరు రూరల్, సెప్టెంబర్22, ప్రభాతవార్త:**
ఆలూరు మండలంలో 2014 నుండి 2019 వరకు నాటి టీడీపీ ప్రభుత్వంలో దాదాపు 886 ఎన్టీఆర్ హౌస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రతి పేదవాడికి సొంతింటిని నిర్మించుకోవాలనే కల ఉండడంతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కొత్త ఇళ్ల నిర్మాణం కోసం వాటిని మంజూరు చేయడం జరిగింది. అయితే కొందరు గడువులోపల ఇళ్లను పూర్తి చేసుకోలేదు. ఆ తరువాత 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లకు బిల్లులు మంజూరు చేయకుండా ఆపేసింది. వైసీపీ ప్రభుత్వంలో మంజూరు చేసిన ఇళ్లకు మాత్రమే బిల్లులు మంజూరు చేసింది. అప్పటి టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లకు బిల్లులు రాకపోవడంతో కొందరు లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను ఆపివేసుకున్నారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతంలో పెండింగ్‌లో ఉన్న ఇంటి నిర్మాణ బిల్లులను మంజూరు చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. అధికారులు ఆ ఇళ్లను పరిశీలించి ఏ దశలో ఉన్నాయో వాటికి బిల్లులను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించింది. అయితే ఇంటి బిల్లులు మంజూరు చేస్తామని కూటమి ప్రభుత్వంలో కొందరు నాయకులు జిరాక్స్ తీసుకుని డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆలూరు మండలంలో దాదాపు 886 ఇంటి నిర్మాణాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. వీటిలో బేస్‌మటం 45, రెంటల్ లెవల్ 111, ఆర్‌సీ లెవల్ 148, పూర్తయినవి 432 మొత్తం 886 ఇళ్ల నిర్మాణాలకు బిల్లులు రావాల్సింది ఉంది. అయితే అధికారులు ఆ ఇళ్లు ఏ దశలో ఉన్నాయో పరిశీలించేందుకు లబ్దిదారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వెళ్లడం పలు అనుమానాలకు దారితీస్తుంది. దీన్ని బట్టి చూస్తుంటే మధ్యవర్తిని సంప్రదించి ముడుపులు ఇచ్చుకొందే బిల్లులు మంజూరు కావని కొందరు లబ్దిదారులు చర్చించుకుంటున్నారు. అధికారులు కూడా లబ్దిదారుల ఇళ్లను పరిశీలించే సమయంలో లబ్దిదారులకు సమాచారం ఇస్తే బాగుంటుందని లబ్దిదారులు కోరుతున్నారు. ఇదే విషయం పై కొందరు కూటమి ప్రభుత్వ నాయకులు డబ్బులు అడుగుతున్న వారు ఎవరైనా ఉంటే తమకు తెలియజేయాలని లబ్దిదారులకు తెలుపుతున్నారు. అధికారులకు కాని, మధ్యవర్తులకు కాని డబ్బులు ఇవ్వొద్దని కూటమి నేతలు లబ్దిదారులకు తెలుపుతున్నారు.